# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 30 అక్టోబర్ 2025 | 16 పేజీలు




తుఫాన్ ప్రభావంతో రైతు ఆందోళన .. రెండు రోజులుగా చిరుజల్లులు .. రోడ్లపై ధాన్యం పోయడంతో కొట్టుకుపోతున్న వైనం కేంద్రాలు ప్రారంభం సరే కొనుగోళ్ల మాటేంటి తడిచిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలంటున్నా రైతు .. తుఫాన్‌కు నేలకు వాలిన వరి పంట



కల్లాల్లో ధాన్యం..

## కళ్లలో ధైన్యం

2లో



ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం

కరీంనగర్, ప్రభాతవార్త : మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ తుఫాను ప్రభావంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది.. దీంతో పంట పొలాలు,రోడ్లు నీట మునిగాయి.. పలు ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగింది.. కొన్నిచోట్ల సాధారణ వర్షపాతం నుంచి మొదలై భారీ వర్షాలు కురిసాయి.ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో పంట పొలాలు,ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యం నిల్వలతో పాటు రహదారులు జలమయమయ్యాయి.

2లో



ఎడతెగని వాన..

నేలకొరిగిన పంటలు..

జలమయమైన రోడ్లు..

ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా భారీ పంట నష్టం

# తుఫాన్ బీభత్సం

## దీర్ఘకాలిక ప్రజా యుద్ధ మార్గంలో ముందుకు సాగడమే మా వైఖరి!



కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)
ఒడిషా రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన | తేది: 29.10.2025

16లో

### చంద్రన్నవి తప్పుడు ప్రచారాలు.. మా పార్టీ జనరల్ సెక్రటరీగా ఎవరిని ఎన్నుకోలేదు.. క్లిష్ట పరిస్థితులను మా పార్టీ అధిగమిస్తుంది.. మావోయిస్టు పార్టీ ఒడిస్సా రాష్ట్ర కమిటీ పేరిట లేఖ విడుదల

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఒడిస్సా రాష్ట్ర కమిటీ హక్కుల ప్రతినిధి గణేష్ పేరిట సంచలన లేఖ విడుదలైంది. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది... కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, కామ్రేడ్ చంద్రన్న అక్టోబర్ 28, 2025న తెలంగాణలోని హైదరాబాద్ పోలీసులకు లొంగిపోయారని, వందనం చేస్తూ, "భవిష్యత్తులో విప్లవం కోసం నేను ప్రజల మధ్య పని చేస్తానని ప్రకటించారని,ఇది తన దిగజారిన స్థితి గురించి ప్రజలను మోసం చేయడానికి ఒక ముసుగు మాత్రమేనని విమర్శించారు.



2లో

## పోలీస్ స్టేషన్‌కు కూతవేట దూరంలో..

## జ్యూవెల్లరీ షాపులో దోపిడి..

### సెల్ వరల్డ్‌లో మరో దోపిడి..

### డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీంల పరిశీలన..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: బంగారం షాపులో ఎంత మొత్తంలో బంగారం, వెండి ఇతర అభరణాలు ఏమేరకు పోయిన విషయం స్థానిక పోలీసులకు సైతం తెలియదంటున్నారు. బంగారం షాపు యజమాని కుటుంబ పనుల నిమిత్తం హైద్రాబాద్‌లో ఉన్నట్లు తెలియడంతో స్థానిక పోలీసులు యజమానికి సమాచారం అందించారు. మరో సెల్ వరల్డ్ షాపులో మొదట కొంత నగదు, సెల్‌ఫోన్‌లు పోయినట్లు పట్టణంలో పుకార్లు లేపిన సెల్‌ఫోన్ షాపు నుండి గానీ, బంగారం షాపు నుండి గానీ స్థానిక పోలీసులకు ఫిర్యాదు రకపోవడంతో ఎంత మేరకు నష్టం జరిగినట్లు అంచనాలు స్థానిక పోలీసులకు అందకుండాపోయాయి.

### అంగన్వాడీ టీచర్లకు

## ఉచితంగా ట్యాబ్స్





2లో

### కేంద్ర పథకాల నిధులను మళ్లించవద్దు

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం

### పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త: పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి,కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు.

# తుఫాన్ భీభత్సం

## ఎడతెగని వాన.. నేలకొరిగిన పంటలు..

### జలమయమైన రోడ్లు.. ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా భారీ పంట నష్టం

**కరీంనగర్,ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి.ఈ తుఫాను ప్రభావంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది..దీంతో పంట పొలాలు,రోడ్లు నీట మునిగాయి.. పలు ప్రాంతాల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగింది..కొన్నిచోట్ల సాధారణ వర్షపాతం నుంచి మొదలై భారీ వర్షాలు కురిసాయి.ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో పంట పొలాలు,ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యం నిల్వలతో పాటు రహదారులు జలమయమయ్యాయి. తుఫాను ప్రభావంతో చేతికంది వచ్చిన వరిపంట రైతులకు కన్నీరు మిగిల్చింది. ఇప్పుడిప్పుడే కోతలు మొదలై దాన్ని కొనుగోలు కేంద్రాలకు వస్తున్న సమయంలో తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలు పంట చేతికి దక్కకుండా చేశాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చాలా ప్రాంతాల్లో వరి పంట నేలకొరిగింది. మొదటి దశ చేతికి అందివచ్చే పత్తి, కోతదశలో ఉన్న మొక్కజొన్న పంటలు కూడా వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు దిక్కుతోచనీ పరిస్థితిలో ఉన్నారు. ఇప్పుడిప్పుడే కొనుగోలు ప్రారంభం కావడంతో చాలావరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండిపోయింది. ఇదిలా ఉంటే వర్షాకాలం వానలతో చెరువులన్నీ నిండి ఉండగా తాజా తుఫాను ప్రభావంతో వరదలు ప్రారంభమై అలుగు పారుతున్నాయి. ఈ వరదల కారణంగా పంట పొలాలు కూడా నీట మునగడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు. మరోవైపు తుఫాను ప్రభావంతో మరిన్ని వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రభుత్వం అధికారులకు సూచనలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేసి నివేదికలు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది.

ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మంత్రులతో సమావేశం నిర్వహించి రాష్ట్రంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ జరిగిన నష్టంపై నివేదికలు సిద్ధం చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలోని జిల్లా వ్యాప్తంగా అత్యధిక వర్షపాతం నమోదు కాగా హుజురాబాద్ లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.. జగిత్యాల,పెద్దపల్లి మోస్తారు వర్షపాతం నమోదు కాగా రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు సమాచారం.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు గురువారం సెలవు ప్రకటించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత సంబంధిత అధికారులు పంట నష్టం,ఆస్తి నష్టంతో పాటు ఇతర నష్టాలపై ప్రాథమిక నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు సమాచారం..ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ లో ఇప్పటికే టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి వరద పరిస్థితులు,పంట నష్టంపై ఎప్పటికప్పుడు అధికారులు సమాచారం సేకరిస్తున్నారు.

## కల్లాల్లో ధాన్యం.. కళ్లలో దైన్యం

### తుఫాన్ ప్రభావంతో రైతు ఆందోళన

### రెండు రోజులుగా చిరుజల్లులు

### రోడ్లపై ధాన్యం పోయడం తో కొట్టుకుపోతున్న వైనం

### కేంద్రాలు ప్రారంభం సరే కొనుగోళ్ల మాటేంటి

### తడిచిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలంటున్నా రైతు

### తుఫాన్‌కు నేలకు వాలిన వరి పంట

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి తుఫాన్ రూపంలో కొట్టుకుపోయింది. మొంథా తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కల్లాల్లో వరి ధాన్యం తడిచి పోతుండగా, రైతుల కళ్లలో కన్నీళ్లు కనిపిస్తుంది. ఇప్పటికే సగం కంటే ఎక్కువనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చింది. మిగిలిన వరి కోతలను తుఫాన్ ప్రభావంతో రైతు నిలిపి వేశారు. దీనితో వరి పంట నేలవాలింది. కేంద్రాల్లో ఉన్న ధాన్యం వర్షం తాకిడికి కొట్టుకు పోతుంటే, దానిని ఆపేందుకు రైతులు కష్టాలుపడుతున్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు వస్తుందనే నమ్మకంతో వరి ధాన్యంను కేంద్రాలకు తీసుకవచ్చారు. కొన్ని గ్రామాల్లో కేంద్రంలో సరిపడ స్థలం లేకపోవడం తో రోడ్లపై ధాన్యం అరబెట్టారు. వాన తాకిడికి ధాన్యం గింజలు కొట్టుకు పోయాయి. కానీ కొనుగోలు కేంద్రాలుప్రారంభించినప్పటికీ,తూకం వేయకుండా ఆలస్యం చేయడంతో తుఫాన్ కష్టాలు రైతులకుతప్పడంలేదు. కేంద్రాల్లో వరి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కేంద్రం నిర్వాహకులు అందుబాటులో ఉంచకపోవడంవల్ల ధాన్యం తడిచిపోయింది.జోరుగా వర్షం కురుస్తున్న, తడిసే ధాన్యం కళ్ల ముందు ఉండడంతో రైతు కంట నీరు ఆగడంలేదు. తుకా లు ప్రారంభం కాకముందే తుఫాన్ దాటికి ధాన్యమంతా వర్షార్పణం అయిం ది. ఈ సీజన్ నుంచి భారీ వర్షాలు కురియడంతో పంట దిగుబడులు తగ్గిపోయాయి. పంటల సాగుకు పెట్టిన పెట్టుబడులు మీద పడుతున్నాయని దిగాలు చెందుతున్నా రైతు పై ఖిములిగే నక్క పై తాటి కాయ పడ్డట్టు మొంథా తుఫాన్ నిండా ముంచింది. ఈ తుఫాన్ లో పంట నష్టపోయిన, కేంద్రాల్లో తడిసిన ధాన్యం, కొట్టుకు పోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు కూతవేట దూరంలో.. జ్యూవెల్లరీ షాపులో దోపిడి..

### సెల్ వరల్డ్‌లో మరో దోపిడి.. డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీంల పరిశీలన..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** బంగారం షాపులో ఎంత మొత్తంలో బంగారం, వెండి ఇతర అభరణాలు ఏమేరకు పోయిన విషయం స్థానిక పోలీసులకు సైతం తెలియదంటున్నారు. బంగారం షాపు యజమాని కుటుంబ పనుల నిమిత్తం హైద్రాబాద్‌లో ఉన్నట్లు తెలియడంతో స్థానిక పోలీసులు యజమానికి సమాచారం అందించారు. మరో సెల్ వరల్డ్ షాపులో మొదట కొంత నగదు, సెల్‌ఫోన్‌లు పోయినట్లు పట్టణంలో పుకార్లు లేపిన సెల్‌ఫోన్ షాపు నుండి గానీ, బంగారం షాపు నుండి గానీ స్థానిక పోలీసులకు ఫిర్యాదు రకపోవడంతో ఎంత మేరకు నష్టం జరిగినట్లు అంచనాలు స్థానిక పోలీసులకు అందకుండాపోయాయి. స్థానిక పట్టణ సిఐక మీడయా ప్రతినిధులు పలుమార్లు ఫోన్ చేసిన ఏ విధంగా రెస్పాండ్ కాకపోవడంతో ఎట్టకేలకు ప్రభాతవార్త సిఐ రామకృష్టను సమాచారం అడుగగా, షాపు యజమనుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఇంక సమాచారం పూర్తి స్థాయిలో తమకు రాలేదని సిఐ రామకృష్ణ సాయంత్రం వెల్లడించారు. జమ్మికుంట పట్టణంలో కొద్ది రోజుల క్రితం ధనాల కొండయ్య కాంప్లెక్స్, కొండూరి కాంప్లెక్స్‌లలో ఒకేరోజు రెండు దొంగతనాలు జరిగిన ఈరోజు వరకు ఎలాంటి రికవరీ కనిపించలేదని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళవారం వారసంతాలో విలువ గల మొబైల్ సెల్‌ఫోన్‌లు ప్రతివారం దొంగతనానికి గురౌవుతునే ఉంటాయి. ఇప్పటికి వందల సంఖ్యలో సెల్‌ఫోన్‌లు పోయిన రికవరీ మాత్రం పదుల సంఖ్యలో ఉందని పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. జమ్మికుంట పోలీసులు పట్టణంలో మరింత నిఘా పెంచి, ప్రజల ఆస్తులను కాపాడాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కొసమెరుపుగా రాత్రి పొద్దుపోయాక జమ్మికుంట పోలీసులు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో బంగారం షాపు యజమాని సూరోజు విక్రం, మొబైల్ షాపు యజమాని వేముల రాజశేఖర్‌లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట సిఐ రామకృష్ణ తెలిపారు. బంగారం షాపులో కేవలం 5గ్రాముల బంగారం మాత్రమే దోపిడికి గురైందని దాని విలువ 15వేల రూపాయలు ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి బుధవారం 10 గ్రాముల బంగారం ఒక లక్ష 21వేల రూపాయలు ఉండగా, 5గ్రాములకు 60వేల రూపాయలు అవుతుందని 15వేలు ఎలా అవుతుందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### దొంగతనం రాత్రి ఎన్.డి.వో. డ్యూటీ ఎవరు..?

హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌లలో సిఐలకు, ఎస్సైలకు ఆ కింది సిబ్బందికి ఒక్కొక్కరికి ఒక్కో రోజు చొప్పున నైట్ డ్యూటీ (ఎన్‌డివో) విధిగా ఉంటుంది. అలాంటాది బుధవారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ కో.. కో.. అంటే అరుస్తే కూతవేటు దూరంలో ఉండగా, ఇనుప రాడ్‌లతో షెటర్‌లను శబ్దం కాకుండా దొంగలు ఎలా లేపుతారని, నైట్ డ్యూటీ పెట్రోలింగ్ చేసే పోలీసులకు ప్రధాన రహదారిలో దొంగతనం జరిగిన, సిటికేబుల్ లైన్‌లో దొంగతనం జరిగిన ఆ రెండు దోపిడిలకు ఎంతలేకున్న రెండు గంటల సమయం పడుతుందని పట్టణ ప్రజలు అంటున్నారు. ఆ రాత్రి ఎన్‌డివో డ్యూటీ చేసిన అధికారి ఈ షాపు వైపుగా వచ్చారా..? పట్టణంలో సీసి కెమెరాలలో నమోదు అయ్యాయా..? అంటూ పట్టణ ప్రజలు అనేక సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఎమైనప్పటికి రెండు షాపులలో సొత్తు ఎంత పోయింది అన్నది వెల్లడికావడం, వెల్లడిచేయకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తుంది.

### 300 ఇసుక ట్రాక్టర్లు.. 20 లారీలు.. సివిల్ పంచాయితీలు..

జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల నుండి నిత్యం 300ట్రాక్టర్లు, 20లారీలలో అక్రమంగా ఇసుక తరలిస్తుంటారు. ఇందులో కేవలం 20ట్రాక్టర్లలోపే ఇందిరమ్మ గృహా నిర్మాణాల కోసం కేటాయించిన ట్రాక్టర్లు ఉంటాయి. ఈ ట్రాక్టర్లు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటలలోపు ఇసుక రవాణా చేయాలి. ఇందిరమ్మ ఇండ్ల ముసుగులో ఇసుక దళారీలు స్థానిక పోలీస్, రెవెన్యూ అధికారుల సహాకారంతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని మండల ప్రజలు ముఖ్యంగా పట్టణ ప్రజలు కోడైకూస్తున్నారు. బ్లూకోట్ పోలీసుల నిఘాలోనే వందలాది ట్రాక్టర్లు మండలం దాటి హుజురాబాద్, హన్మకొండ, వరంగల్ ప్రాంతాలకు ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. ఈ ఇసుక అక్రమ రవాణ మీద ఉన్న శ్రద్ధ పట్టణంలో గానీ, మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ మోటర్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు దోపిడికి గురైన ఎలాంటి రికవరీ లేకుండాపోయింది. ఎప్పుడు చూసిన పోలీస్ స్టేషన్ ముందు జనం దేవుడి గుడి గద్దెల ముందు ఉన్న మాదిరిగానే బారులు తీరి ఉంటున్నారు. పట్టణంలోని వ్యాపార వాణిజ్య వర్గాల నుండి లక్షలాది రూపాయల విరాళాలతో ఏర్పాటు చేసిన సీసి కెమెరాలు ఏ మేరకు పనిచేస్తున్నాయో..? దానిపై దృష్టి సారించడం లేదు. మంగళవారం సంతలో జరుగుతున్న దొంగతనాలకు హద్దు అదుపులేదని పట్టణ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైన జమ్మికుంట పోలీసులు రాత్రిపూట నిఘా ఏర్పాటు చేసి, పెట్రోలింగ్‌ను పెంచాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### అంగన్వాడీ టీచర్లకు

## ఉచితంగా ట్యాబ్స్

### కేంద్ర పథకాల నిధులను మళ్లించవద్దు

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం

### పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని,రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి,కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం లో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజక వర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయన్నారు.పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.విద్య,వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇంచార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్,తదితరులు పాల్గొన్నారు.


### పాస్ పోర్టు పోయినది..

బొల్లి తిరుపతి తండ్రి, బొల్లి లచ్చ్య గ్రా, రామకిస్టాపూర్ మం , కొడిమ్యాల. అను నాయొక్క పాస్ పోర్ట్‌నెం: బి7603296 గలది. తేదీ 25092025 రోజున రామకిస్టాపూర్ గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై కొడిమ్యాలకు వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికిన వారు సెల్ నెం,9440887427కు సంప్రదించగలరు. బొల్లి తిరుపతి గ్రా రామకిస్టాపూర్‌మం, కొడిమ్యాల, జిల్లా, జగిత్యాల

# అంతరాష్ట్ర దొంగల ముఠా నాయకున్ని పట్టుకున్న జగిత్యాల రూరల్ పోలీస్‌లు

## వివరాలు వెల్లడించిన జగిత్యాల డి.ఎస్.పి, డి. రఘుచందర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ధరూర్ గ్రామంలో 2025 అక్టోబర్ 13 తెల్లవారుజామున ఇంటి తాళాలు పగలగొట్టి ఇంటిలో గల బంగారు, వెండి నగదును దొంగిలించినారని అని ఫిర్యాదుతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేయగా, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో జగిత్యాల రూరల్ ఎస్సై ఎన్ సధాకర్,మెట్పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్, బీర్పూర్ ఎస్సై రాజు,ఏ ఎస్సై ,సత్తయ్య కానిస్టేబుల్ ఎం.శ్రీనివాస్,ఎ.మోహన్,ఎస్.రమేష్,ఎన్.శ్రీనివాస్, ఎస్.కిరణ్,ఎస్.విశాల్, ప్రణయ్,ఆంజనేయులు, సత్యనారాయణ సాంకేతిక పరిజ్ఞాన నిపుణులైన మల్లేష్,మహేష్,రాజశేఖర్ లతో స్పెషల్ గా మూడు టీమ్ ఏర్పాటుచేసి నిందితులకు గురించి గాలింపు చర్యలు చేపట్టి,సాంకేతిక పరిజ్ఞానంతో కొద్దిరోజుల క్రితం ముగ్గురు నిందితులను పట్టుకొని బంగారు ఆభరణాలు రికవరీ చేసి నిందితులను జైలు కు పంపించడం జరిగింది ఈ కేసు లో పరారీలో ఉన్న మార్కులే అనిల్ ను పట్టుకోవడం కోసం రూరల్ ఎస్సై



ఎన్ సధాకర్ తో పాటు ఎం.శ్రీనివాస్, ఎ.మోహన్, ఎండి ఉమర్, మహేందర్, ఎన్ శ్రీనివాస్ మరొక టీం ను ఏర్పాటు చేసి వెతుకుతున్న క్రమంలో బుధవారం చెల్గల్ శివారు లో నిందితుడు ఉన్నాడన్న పక్కా సమాచారంతో అతన్ని పట్టుకొని నిందితుడి వద్ద నుండి వెండి బంగారు ఆభరణాలు రికవరీ చేశారు నేర చరిత్ర కలిగిన నిందితుడు జగిత్యాల అదిలాబాద్ నిర్మల్ జిల్లాలలో చోరీలతో పాటు గతంలో మహారాష్ట్రలోని నాందేడు,బాస్మత్,దర్మబాద్, హింగోలి సైతం దొంగతనాలు చేసి పలుమార్లు జైలు కు వెళ్ళిన వెళ్లాడు నిందితుడిని చాకచక్యంగా అరెస్టు చేసిన టీమ్ ను జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.




# మహిళకు అసభ్యకరమైన సైగలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం సమీపంలో సదానందం అనే వ్యక్తి ఒక మహిళకు అసభ్యకరమైన సైగలు చేస్తున్నాడని బాధిత మహిళా ఫిర్యాదు చేసిందని వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సంబంధిత ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడు సదానందంను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.సార్వజనిక ప్రదేశాల్లో మహిళల పట్ల ఎవరైనా అసభ్య ప్రవర్తన చేసిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని టౌన్ సిఐ సూచించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి 3 రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన నలుగురిని బుధవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ హాజరు పరిచినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు తెలిపారు. ముగ్గురికి 2వేల చొప్పున మొత్తం 6వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. మెకానిక్‌గా పని చేస్తున్న వ్యక్తి రెండవసారి పట్టుబడగా అతనికి మూడు రోజుల జెలు శిక్ష విధించినట్లు దీంతో అతన్ని కరీంనగర్ జిల్లా జెలుకు తరలించినట్లు సిఐ వివరించారు.

# బేగంపేట ఐకెపి విద్యుత్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం

## విద్యుత్ శాఖ ఏఈ మహేందర్ రెడ్డి

రామగిరి ప్రభాతవార్త:



బేగంపేటలోని నూతన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ రామగిరి ఏఈ మహేందర్ రెడ్డి తెలిపారు.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం ఐకెపిని సందర్శించారు.నూతన ఐకెపి కేంద్రంలో ఆరు లెవెన్ కేవీ స్తంభాలు, ఆరు ఎల్టీ స్తంభాలతో విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ఏఈ తెలిపారు. కార్యక్రమంలో రామగిరి మండల విద్యుత్ శాఖ అధికారులతోటు పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బట్టల దుకాణంలో అగ్నిప్రమాదం

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:




కరీంనగర్ కేంద్రంలోని టవర్ సర్కిల్ వద్ద బుధవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది.కపిల్ డ్రస్సెస్ షోరూమ్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు సమాచారం.దీంతో క్షణాల్లోనే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించాయి.ఈ మంటల్లో బట్టల దుకాణంతో పాటు పక్కన ఉన్న దుకాణాలు దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది.

# దొంగతనాలకు పాల్పడిన నిందితుని అరెస్ట్

## 90 గ్రాముల బంగారం 5000 నగదు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడి అప్పులపాలై చోరీ లేక పాల్పడిన నిందితున్ని కరీంనగర్ రూరల్ సిసిఎస్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ రూరల్ మండలం తెగల గుంటపల్లి రెవెన్యూ కాలనీలో గత ఫిబ్రవరి జూన్ నెలలో ఒకే ఇంట్లో రెండుసార్లు చోరీ జరిగింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సిసిఎస్ పోలీసుల సహాయంతో దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు స్థానికుడైన అని గుర్తించి అతని కోసం గాలింపు జరుగుతుండగా బుధవారం రైల్వే స్టేషన్ సమీపంలో హనుమాన్ ఆస్పదంగా ఉండగా అదుపులోకి తీసుకున్నారు. నిందుతుంది తనదైన శైలిలో విచారించగా చోరీ చేసినట్లు అంగీకరించి చోరీ సొత్తు బంగారంను అమ్మేందుకు కరీంనగర్ కు వచ్చినట్లు విచారణలో తెలిపారు.. నల్గొండ జిల్లా కోదాడలో పనిచేసిన నిందితుడు మహమ్మద్ ముస్తాక్ ఆన్లైన్ బెట్టింగ్ యాప్లలో పేకాట ఆడి అప్పుల పాలయ్యాడు. వాటిని తీర్చేందుకు చోరీలను వృత్తిగా చేసుకొని చోరీలకు పాల్పడ్డాడు. ముస్తాక్ ఒకే ఇంట్లో రెండుసార్లు దొంగతనం చేయడంపై ఆరా తీసిన పోలీసులు లభించిన క్లూ ఆధారంగా గుర్తించి వేట ప్రారంభించారు. ఈ క్రమంలో బుధవారం పట్టుబడదు అతని వద్దనుండి 91 గ్రాముల బంగారం 5000 నగదు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితుని వివరాలను రూరల్ ఎసిపి విజయ్ కుమార్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. నిందితుని పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన సిసిఎస్ కరీంనగర్ రూరల్ పోలీస్ సిబ్బందిని ఏసిపి అభినందించారు.

# ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న మహిళకు రక్తదానం చేశాడు పాలకుర్తి మండలం కన్నాల జీడి నగర్‌కు చెందిన ఈసారపు శివకుమార్. బుధవారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు అత్యవసర పరిస్థితిలో ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండగా, విషయం తెలుసుకున్న శివకుమార్ స్పందించి వెంటనే ఆస్పత్రికి చేరుకొని రక్తదానం చేశాడు. ఇప్పటి వరకు 78 సార్లు రక్తదానం చేసిన సామాజికవేత్త, కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మీ నరసయ్యను ఆదర్శంగా తీసుకొని తాను సైతం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. కాగా శివకుమార్‌ను కేకే క్యాపిటల్ చైర్మన్ కోట కుమార్, జెసిఐ ప్రతినిధి దేవి లక్ష్మీనరసయ్యలు ప్రత్యేకంగా అభినందించారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# డిసెంబర్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

2025..26 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని కోరారు.

# ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన మైనర్ యువతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మదినం నందీశ్వర్ అనే వ్యక్తి పింకీ అమ్మాయిని ప్రేమిస్తున్నానని వెంటబడి వేధిస్తు, బెదిరిస్తున్నాడని, ఈ వేధింపులు తట్టుకోలేక ఆ యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. యువతి మృతికి కారణమైన మధనం నందీశ్వర్ పై మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**చందుర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త** చందుర్తి మండలం మూడపల్లి గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా దొంగతనంగా తరలిస్తున్న మూడపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు శ్రీకాంత్, ఓనర్ పల్లెపు వెంకటేష్ లపై కేసు నమోదు చేసిరిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## కులాలకు అతీతంగా ఆత్మీయతను చాటిన బావ బామ్మర్దుల సమ్మేళనం

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో బంధాలకు, అనుబంధాలకు కులమతాలు అడ్డుకావని నిరూపిస్తూ బుధవారం అద్భుతమైన ఆత్మీయ వేదుకకు వేదికైంది. కరీంనగర్ పట్టణానికి చెందిన



ప్రముఖ వ్యాపారవేత్త కస్తూరి నాగరాజు సారథ్యంలో ఖీబావ బామ్మర్దుల ఆత్మీయ సమ్మేళనంఖీ అత్యంత ఘనంగా నిర్వహించారు.నాగరాజు తమకు వరుసకు బావ బామ్మర్దులు అయిన వారందరినీ వారు ఏ కులానికి చెందినవారైనా సరే ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారికి ఘనంగా సన్మానం చేసి, విందు ఇచ్చి తమ ఆప్యాయతను చాటుకున్నారు. గత 25 సంవత్సరాలుగా రాజలింగంపేట గ్రామ ప్రజలతో ఆయనకు ఉన్న గాఢమైన సత్సంబంధాల కారణంగా ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆత్మీయ వేదుకలో గజం శంకర్, ఎన్ఆర్ఐ మల్లేష్ కోరెపు, బండారి శేఖర్, క్యాతం సత్తిరెడ్డి, గంద్ర సురేందర్ రావు, చిలివేరి భూమయ్య, అంబటి భూమయ్య, రమేష్, వోలవేని తిరుపతి, నేరెల్ల మహేష్ గౌడ్, రాజు, నారాయణ, సత్తయ్య, గంగారాం, రవి, బండపెల్లి సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :**

మేడిపల్లి, భీమారం మండలాల పరిధిలోని పోరుమల్ల, కాచారం, వల్లంపల్లి, ఒడ్యాడ్, గోవిందరం, గ్రామాలలో ఐకెపి, ప్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ యాదవ్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజారెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారుల వద్ద పంటను అమ్మి



మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన సెంటర్లలోనే ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం వరి, మొక్కజొన్నను కొనుగోలు చేస్తూ రైతులకు మద్దతు ధర ఇస్తుందన్నారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల ఎమ్మార్వో మునీందర్, మండల వ్యవసాయ అధికారి అలీ, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, శేఖర్, సీనియర్ నాయకులు బద్దం రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మిట్టపల్లి రాజారెడ్డి, దేశెట్టి గంగాధర్, వడ్డే రాంరెడ్డి, వెలమ నవీన్ రెడ్డి, పుల్లూరు దేవయ్య, వెంకటేష్, స్వామి, మహిళా మండలి నాయకురాలు పుల్లూరి ఉమారాణి, మేదరి లక్ష్మీ ్మ, రాజన్న, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు అకాల వర్షాలకు జాగ్రత్త వహించాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండలంలో కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ కోరారు. మండలం లోని వల్లంపల్లి, కాచారం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ టర్పులిన్ లతో పంటను రక్షి ంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు పెన్షన్ పెంపు ప్రతిపాదనను అమలు చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

బీడీ కార్మికులకు కనీస పెన్షన్ వెయ్యి నుండి రూ.5వేలకు పెంచాలన్న ప్రతిపాదనపై ఈపీఎఫ్ఓ ట్రస్ట్ బోర్డు తాజా సమావేశంలో చర్చించకపోవడంపై తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి గోవర్ధన్ సుతారి రాములు కార్మికుల చేత ఆందోళనకు దిగుతామని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. ప్రభాకర్ భవన్ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు 6.5 కోట్ల మంది ఎఫ్ సభ్యులకు వెంటనే కేంద్ర కార్మిక




ఉపాధి కల్పన మంత్రి మన్సుక్ మాడవియ స్పందించి కేంద్ర మంత్రివర్గంలో చర్చించి ఆమోదం తెలపాలని, లేకుంటే డిసెంబర్ రెండో వారంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం కార్మికుల చేత చేపడతామని హెచ్చరించారు. ఈ బీడీ పరిశ్రమలోని లక్షలాది మంది బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశం సుదీర్ఘంగా చర్చించుటకు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బాలరాజు విలాస్ హాజరై దశ దిశ నిర్దేశించామని, ఈ బీడీ పరిశ్రమలోని లక్షలాదిమంది బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించామన్నారు. ఈ సమస్యలపై దేశవ్యాప్తంగా బీడీ పరిశ్రమ నెలకొన్న పట్నాలు రాష్ట్రాల నుండి యూనియన్ ప్రతినిధులు తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. ఆలిండియా బీడీ సిగార్ అండ్ టొబాకో వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశం నవంబర్ 29, 30 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో చేపట్టడం జరుగుతుందని, ఈ 29న జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎండి మోలానా, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కుల శాంత, కెవి అనసూర్య, పూల గోదావరి, సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, ఎస్ భానుచందర్, ఎండి ముక్రం, కడారి రాములు, హజ్జ వేణు, హేన్నం రాధ్యా ఆది రంగారెడ్డి, అన్నం రాదా, సుంకలపల్లి శాంతవ్వ, అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో పియం శ్రీ జిల్లా పరిషత్ విద్యార్థుల ప్రతిభ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో కోరుట్ల పియం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. కోరుట్ల లోని పదవ తరగతి విద్యార్థులు ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సులలో 11 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగంగా డాటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆర్కిటెక్చర్, డిజైనింగ్ వంటి ఇంజనీరింగ్ కోర్సులలో 8 వారాల పాటు ఆన్ లైన్లో శిక్షణను తీసుకున్నారు. ఈ ప్రోగ్రాంలో 11 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఐఐటీ మద్రాస్ చే సర్టిఫికెట్లు పొందారు. ఈ కోర్సుల సింగిల్ పార్ట్ ఆఫ్ కాంటాక్ట్ గైడ్ టీచర్ గా చందా నాగరాజు వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్ అభినందనలు తెలిపారు.





# కోరుట్ల వార్త



## రెండు గ్రామాల్లో పశువులకు వ్యాధి నివారణ టీకాలు

**వీణవంక, ప్రభాత వార్త:**

జిల్లా అధికారుల ఆదేశానుసారం గాలి కుంటు వ్యాధీ నివారణ టీకాల



కార్యక్రమంలో భాగంగా బుధవారం వీణవంక మండలంలోని కోర్కల్, నర్సింహుల పల్లి గ్రామాల్లో 262 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తమ సహచర వైద్యులు, సిబ్బంది సహకారంతో వేసినట్లు పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అభిలాష్ రెడ్డి, విఎల్ఓ లు స్వప్న, భాగ్య, గోపాల మిత్రలు బాపురావు, శేఖర్, అజయ్ లు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం...

### -- ఆందోళనలో రైతులు...

**వీణవంక, ప్రభాత వార్త:**

తుఫాన్ కారణంగా వీణవంక మండలంలో బుధవారం మధ్యాహ్నం నుండి ఎరతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న పంటలు తడిచి ముద్దయి, వర్షపు నీటిలో మునిగి తీవ్ర నష్టం జరిగే ప్రమాదమున్నందున, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అసాధ్యాన్ని సాధ్యంచేసిన డాక్టర్ అభిలాష్..

### - ఆయుష్మాన్ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్ విజయవంతం

**జనగామ టౌన్, అక్టోబరు 29 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలోని ఆయుష్మాన్ హాస్పటల్‌లో అత్యాధునిక చికిత్సతో డాక్టర్ అభిలాష్ నేతృత్వంలో అసాధ్యాన్ని సాధ్యమయ్యేలా అరుదైన ఆపరేషన్‌ను విజయవంతం చేశారని ఆయుష్మాన్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జైన రమేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జిల్లాకేంద్రంలోని ఆయుష్వాన్ హాస్పటల్‌లో బుధవారం పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కరినె వీరమ్మ (85) ప్రమాదానికి గురై తొంటిఎముక విరిగిపోగా, ఆ ఎముక చిన్నచిన్న ముక్కలుగా విరిగినట్లు తెలిపారు. అలాగే వీరమ్మకు రక్తహీనత కూడా ఉందని, అలాంటి పరిస్థితుల్లో ఆయుష్మాన్ హాస్పటల్‌ను సంప్రదించగా ఆస్పత్రిలో అనుభవజ్ఞుడైన డాక్టర్ అభిలాష్ పరిశీలించి తొంటికి ఆపరేషన్ చేసేందుకు నిర్ణయించారన్నారు. ఐతే ఇలాంటి అరుదైన ఆపరేషన్ కేవలం కార్పోరేట్ హాస్పటల్‌లో చాలా ఖర్చుతో మాత్రమే చేస్తారని తెలియచేశారు. కాగా, ఈ ఆపరేషన్‌కు సంబంధించి బాధితురాలు వీరమ్మ కుటుంబ సభ్యులు యశోద, ఆపోలో ఆస్పత్రిలో విచారించగా సుమారు ఆరునుంచి ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని తెలియచేయగా తిరిగి ఆయుష్మాన్ ఆస్పత్రిని సంప్రదించారన్నారు. డాక్టర్ అభిలాష్ మానవతా ధృక్పథంతో అంగీకరించి చికిత్స చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. చాలా తక్కువ ఖర్చుతో కష్టమైన ఆపరేషన్‌ను డాక్టర్ అభిలాష్ అతడి బృందం సహాయంతో విజయవంతం చేశారన్నారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు సంతోషంగా వారికి కృతజ్ఞతలు తెలియచేశారన్నారు.

## మోడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డి సూచన మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన జనరల్ బాడీ, రిఫరీ అభివృద్ధి, మోడ్రన్ కబడ్డీపై క్రీడాకారులకు అవగాహన సదస్సుల గురించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా పసుల లక్ష్మణ్, ప్రధానకార్యదర్శిగా పక్కల రాజబాబులకు నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు మాట్లాడుతూ..జిల్లా ఉత్తమ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కుంభం రాంరెడ్డికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే తిరుపతికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా నుండి జంగిడి వినీత్, లావుడియా సారయ్య, బొక్క శ్రీధర్, గంగారాం శ్రీనివాస్ నాయక్, బుర్ర శివ తదితరులు పాల్గొన్నారు.

## సాంస్థగత ఎన్నికల్లో గెలుపే దిశగా ముందుండాలి

మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ రాజ్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షునిగా కంపే రాజు, ఉపాధ్యక్షుడిగా అల్లి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా బౌతూ శశి కుమార్, కార్యదర్శిగా మండపు ప్రభాకర్, కోశాధికారిగాడలేళ్ల జక్కయ్య, అధికార ప్రతినిధిగా జంజర్ల పూల శేఖర్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా పొలం రాజశేఖర్‌లను ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పుట్టపాక రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వీరస్వామి, సీనియర్ నాయకులు, ఉప్పుల వెంకటయ్య, గట్టు సమ్మయ్య, శ్రీపతి శంకర్, ఉమల్ల సంతోష్, లక్షీ ్మ మల్లు, లేల రవి, పెద్దల స్వామి, పిట్టల స్వామి, వేముల లింగయ్య, శ్రీపతి శంకర్, ముత్యాల శంకర్, దూలం శంకర్, ముక్కెర రమేష్, మరియు,యువజన కాంగ్రెస్ నాయకులు, గాదె రవీందర్ మాడం ప్రసాద్, కొండ గొర్ల, అశోక్, మారుపాక రాజేంద్రప్రసాద్, చిర్ర ప్రశాంత్, చిర్రా శ్రీధర్, బొడ్డు సిద్ధార్థ, తై నేని శ్రీనివాస్, కుర్ర కిట్టు, వేముల మధుకర్, మారగోని మహేష్, చిర్ర వంశీ, చిర్రా భాస్కర్, గట్టు లక్ష ్మణ్, జాడి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ స్కీమ్స్ పేరుతో మోసాలు

### -దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నర్సంపేట, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నర్సంపేటలో కొంత మంది లక్కీ స్కీమ్‌ల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు ప్రజలకు సూచనలు ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన నామాల అనిల్ అనే వ్యక్తి శ్రీకృష్ణ ఎంటర్‌ప్రైజెస్ అనే పేరుతో, అదేవిధంగా కరుణ ఎంటర్‌ప్రైజెస్ లక్కీస్కీమ్ అనే పేరుతో, గొట్టిముక్కుల రమనాథం, పల్నాటి కరుణలు కలిసి ఈ స్కీమ్‌ల పేరుతో 1999 మంది సభ్యులను చేర్చుకుంటామని 1 నుండి 1999 మంది సభ్యులందరికి ప్రతీ నెల లక్కీ డ్రా తీస్తామని స్కీమ్ కాల పరిమితి 20 నెలలు ఉంటుందని ప్రతి నెల రూ.1000 వసూలు చేస్తున్నారన్నారు. ప్రతి నెల పది మందికి టీవీ, ఫోన్, వాషింగ్‌మిషన్, ఫ్రిడ్జి, బైకు, వాటర్ ప్యూరియర్ బంగారు ఆభరణాలాంటి బహుమతులు ఇస్తామని, అదేవిధంగా ప్రతి ఐదు నెలలకు ఒకసారి ఒకరికి కారు బహుమతి ఇస్తామని తెలుపుతూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇలా ఎంతో మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేస్తున్నారని తెలిపారు. స్కీమ్‌లో చేరిన ఒక సభ్యుడు మధ్యలో స్కీమ్ నుండి తొలగిపోతే అప్పటి వరకు కట్టిన డబ్బులు ఇవ్వమని నమ్మబలికి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.

## సిసిఐకి పత్తి అమ్మి రైతులు మద్దతు ధర పొందాలి

### -కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య

### -మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాటారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



వ్యవసాయ మార్కెట్ కమిటి కాటారం పరిధిలో ఉన్న రుద్ర జిన్నింగ్ మిల్లు గ్రామం దేవరంపెల్లి నందు బుధవారం పత్తి కొనుగోలు సెంటర్ ను కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిర్మల-సమ్మయ్య ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ..రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని రైతులకు తెలిపారు. క్యాక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, డైరెక్టర్లు మహేష్ తిరుపతి రావు, పిల్లమరి రమేష్, తోట రామకృష్ణ, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి , ఎండి ఇర్షాద్, భూపెల్లి రాజు, డిఎంఒ పి.ప్రవీణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి ఎండి. లా షరీఫ్, ఏలన్ గోవన్, మిల్లు యజమానులు, రైతులు,మార్కెట్ కమిటి సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి జిఎంపై చేసిన వ్యాఖ్యలను ఖండించిన ఐ ఎన్ టీ యూ సి

భూపాలపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :




సింగరేణి జిఎంపై బార్ అసోసియేషన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భూపాలపల్లి ఐఎన్టీయూసీ నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు.. సింగరేణి కార్మికుల వెల్ఫేర్ ఫండ్ నుండి కట్టిన భవనాలను కార్మికుల అవసరాలకు మాత్రమే వాడుకోవాలని ఇతరులకు ఎట్టి పరిస్థితిలో ఇవ్వకూడదని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నామని కార్మికుల మనోభావాలు దెబ్బతినేలా ప్రకటనలు ఎవరు చేసిన ఐ ఎన్ టి యూ సి కార్మికుల పక్షాన నిలబడి వారి సంక్షేమానికి కృషి చేస్తుందని తెలియజేశారు.. పది సంవత్సరాల తర్వాత కార్మికుల అవసరాలకు అందుబాటులోకి వచ్చిన కమ్యూనిటీ హాల్ను కోర్టు కోసం ఇవ్వాలని బార్ అసోసియేషన్ నాయకులు స్థానిక జనరల్ మేనేజర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రభుత్వంపై ప్రభుత్వ శాఖలపై న్యాయస్థానాల పైన గౌరవం లేదని వారిని కించపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సింగరేణి అధికారులు ఉంటున్న నివాసాలను ఖాళీ చేయించి ఆ బంగ్లాలను జడ్జిలకు ఇవ్వడం గౌరవించడం కాదా అని,, కార్మికులను మరియు యాజమాన్యానికి కించపరచడం హేయమైన చర్యగా మేము భావిస్తూ ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఐఎన్టీయూసీగా డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి పసునూటి రాజేందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగా బుచ్చయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి, నాయకులు రత్నం సమ్మిరెడ్డి, వేణుగోపాల్,మద్దినేని శేషారత్నం, బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, భారత శ్రీనివాస్, శెట్టి శ్రావణ్, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓ నిశాంత్ ను సన్మానించిన ప్రజా సంఘాల నాయకులు..

మహాముత్తారం, అక్టోబర్ 29, ప్రభాతవార్త



మహాముత్తారం మండల నూతన ఎంపీడీఓగా నిశాంత్ నియమితులైన సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల గౌరవ అధ్యక్షులు లింగమల్ల సడవలి రావ్, మండల అధ్యక్షులు రామగిరి రాజు, ముఖ్య సలహాదారులు గంధం రాజు, ప్రధాన కార్యదర్శి లింగమల్ల శంకర్, ప్రధాన కార్యదర్శి పులియాల సురేష్, కార్యవర్గ సభ్యులు రాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.

## జిల్లాలో నేడు విద్యాసంస్థలకు సెలవు

### జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మొంథా తుఫాను ప్రభావం దృష్ట్యా భద్రతా చర్యలలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు 30వ తేదీ గురువారం సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులు, చిన్నారుల భద్రతా చర్యలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు. అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ సమాచారాన్ని తక్షణమే తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తుఫాను పరిస్థితులపై జిల్లా నియంత్రణ కేంద్రం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అత్యవసర సందర్భాల్లో వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కేయూ పరిధిలో జరిగే వివిధ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :

భారీ వర్షాల కారణంగా ఈనెల 30వ తేదీ (గురువారం)న జరగవలసిన ఎల్.ఎల్.బి. (మూడు సంవత్సరాల) నాలుగో సెమిస్టర్, ఎల్.ఎల్.బి. (ఐదు సంవత్సరాల) ఎనిమిదో సెమిస్టర్, బి.టెక్. మొదటి సంవత్సరం (మొదటి సెమిస్టర్) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఈ పరీక్షలకు సంబంధించి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు.

**- కేయూలో జరిగే అథ్లెటిక్ పోటీలు వాయిదా..:**

భారీ వర్షాల కారణంగా కాకతీయ యూనివర్సిటీలో ఈనెల 30,31 తేదీలలో యూనివర్సిటీ గ్రౌండ్స్ నందు జరుగవలసిన అంతర్ కళాశాలల మహిళలు, పురుషుల అథ్లెటిక్ పోటీలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను వర్షాలు తగ్గిన తర్వాత నిర్వహిస్తామని తెలిపారు.

## కేయూ ఇంటర్ యూనివర్సిటీ మహిళ కబడ్డీ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 29 ప్రభాతవార్త :

తమిళనాడు, సేలంలోని వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్‌లో బుధవారం నుంచి నవంబర్ 2వ తేదీల మధ్య జరుగు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (విమెన్) టోర్నమెంట్‌కు కాకతీయ విశ్వవిద్యాలయ టీంను ఎంపిక చేసినట్టు, విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో పి.శారద, వైష్ణవి, డి.సునీత, యు.సంజన, బి.భార్గవి, ఎస్. అక్షర, పి.శిరీష, జే.జ్యోతి, జి.కావ్యశ్రి, బి.దివ్య, వై. అనిత, జి.హారిక, దమ్మపేట, ఎస్.అఖిల ఉన్నట్లు ఆచార్య వై.వెంకయ్య తెలిపారు.

# భయం భయంలో రైతాంగం

- ◆ తెలంగాణలోకి ప్రవేశించిన మెంత తుఫాను
- ◆ రెండు రోజులు వర్షాలు పడే అవకాశం
- ◆ చేతికి వచ్చిన వరి పంట
- ◆ కొన్ని ప్రాంతాలలో మొదలైన వరి కోతలు
- ◆ జిల్లాలో 3.15 లక్షలు ఎకరాలలో వరి సాగు
- ◆ 7 నుండి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య దిగుబడి రానున్న వైనం
- ◆ తుపాను కారణంగా నేల రానున్న వరి ధాన్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఎండనక వాననక ఆరుగాలం శ్రమించిన రైతులు చేతికొచ్చిన వరి పంట మెంత తుపాను కారణంగా వరి ధాన్యం నేలరాలే అవకాశాలు ఎంతగానో ఉన్నాయని భయంతో రైతాంగం అరచేతిలో ప్రాణాలు పెటుకుని కాలం గడుపుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉండగా 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలో ఈ వర్షాకాలం లో రైతులు 3.15 లక్షలు ఎకరాలలోవరి సాగు చేశారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో పాటు వ్యవసాయ బావులను నీరు అధికంగా ఉండడంతో వరి పంటం ఎక్కువ సాగు చేశారు అంతే కాకుండా ఈ వర్షాకాలం రైతులు మాకు వారి ధాన్యం ఎక్కువ పెట్టడం తో పాటు సంవత్సరంలో ఎలాంటి చెడపురుగులు దోమపోటు రాకపోవడంతో వరిదాన దిగుబడి ఎక్కువగా అత్య అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి శ్రీకాకుళం జిల్లాలో సుమారు 7.50 లక్షల నుండి 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి రావచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా జిల్లాలో వారం రోజు ల నుండి వారి ధాన్యం కోతకు రావడంతో కొన్ని ప్రాంతాలలో వరి కోతలు మొదలు పెట్టినారు ఇంకా అనేక ప్రాంతాలలో ఇప్పుడిప్పుడే వరి కోతలం మొదలు పెడుతుండగా మెంతా తూపాను ఆంధ్ర ప్రాంతంలో నష్టం చేసి బుధవారం రోజున తెలంగాణ ప్రాంతానికి ప్రవేశించడంతో బుధవారం మధ్యాహ్నం నుండి తీవ్ర వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలపడంతో రైతులు అరచేతుల ప్రాణాలు పెట్టుకుని భయం భయంగా ఉన్నారు. వర్షాకాలం పంట వేసినా రైతులు పంట పెట్టుబడులు అప్పులు చేసి దుక్కి దున్నడంతో పాటు విత్తనాలు కొనుగోలు కూలీలకు అనేక డబ్బులు చేశారు. పంట వేసిన నాటునుండి దోమపోటు చీడపురుగులతో నష్టం జరగలేదు కానీ పంట చేతికి వచ్చి విక్రయించే సమయంలో తుపాను కారణంగా తీవ్రనాష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని భయాందోళన చెందుతున్నారు. అంతేకాకుండా మొక్కజొన్న పంట న విక్రయాలకు తెచ్చి కేంద్రాలలో ఉండడంతో తడిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ధాన్యం విగ్రహాలకాయ్ కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కొంతవరకు నష్టం జరగకపోగా, తుఫాన్ వర్షాలు తీవ్రంగా కొడితే ఏ పుగా పెరిగిన వరి నేల రాలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి దీంతో ధాన్యం నేలపై రాలి రైతులు తీవ్రంగా నష్టం పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రెండు రోజులు మెంతా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటే మరి ధాన్యం ఎక్కువగా నేల రాలుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నూతన డీపీవో గా వై. రేవంత్ బాధ్యతలు స్వీకరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పంచాయతీ రాజ్ కమీషనర్ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా జగిత్యా జిల్లా పంచాయతీ అధికారి గా బుధవారం నూతన బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది , మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్వాగతం పలికారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ఖానాపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త

మొంథా తుఫానుతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాదులు ఉధృతం కాకుండా చొరవ చూపాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాంబశివరావు సూచించారు. బుదవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు తుఫాన్ కారణంగా వర్షాలు బాగా కురుస్తున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలు సక్రమంగా జరగాలని కోరారు. పిహెచ్సి భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక ప్రజా యుద్ధ మార్గంలో ముందుకు సాగడమే మా వైఖరి

- ◆ చంద్రన్నవి తప్పుడు ప్రచారాలు
- ◆ మా పార్టీ జనరల్ సెక్రటరీగా ఎవరిని ఎన్నుకోలేదు
- ◆ క్లిష్ట పరిస్థితులను మా పార్టీ అధిగమిస్తుంది
- ◆ మావోయిస్టు పార్టీ ఒడిస్సా రాష్ట్ర కమిటీ పేరిట లేఖ విడుదల

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) ఒడిస్సా రాష్ట్ర కమిటీ హక్కుల ప్రతినిధి గణేష్ పేరిట సంచలన లేఖ విడుదలైంది. ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది... కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, కామ్రేడ్ చంద్రన్న అక్టోబర్ 28, 2025న తెలంగాణలోని హైదరాబాద్ పోలీసులకు లొంగిపోయారని, వందనం చేస్తూ, "భవిష్యత్తులో విప్లవం కోసం నేను ప్రజల మధ్య పని చేస్తానని ప్రకటించారని,ఇది తన దిగజారిన స్థితి గురించి ప్రజలను మోసం చేయడానికి ఒక ముసుగు మాత్రమేనని విమర్శించారు. లొంగిపోయి తనను తాను విప్లవకారుడిగా చెప్పుకునే హక్కు అతనికి లేదని, కామ్రేడ్ దేవజీ జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారని చంద్రన్న అన్నారని, ఇది పూర్తి అబద్ధమని,మా పార్టీ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ బసవరాజ్ అమరవీరుల తరువాత, కేంద్ర కమిటీ సమావేశం జరగలేదని, ప్రస్తుతం, కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగర్ పేరుతో తీవ్రమైన దాడులు చేస్తోందని, ఈ నేపథ్యంలో కేంద్ర కమిటీ సమావేశం నిర్వహించడానికి ఎటువంటి పరిస్థితులు లేవని పేర్కొన్నారు.సుదీర్ఘ ప్రజాయుద్ధంలో భారత విప్లవ ఉద్యమం అనేక ఇబ్బందులను ఎదుర్కొందని, ఉద్యమ సమయంలో అది అత్యున్నత స్థాయికి చేరుకుందని, ప్రస్తుతం అది తాత్కాలిక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోందని మావోయిస్టు పార్టీ ఈ క్లిష్ట సమయాలను అధిగమించి ముందుకు సాగుతోందని,నిరుద్యోగం మరియు సామాజికఆర్థిక అసమానతలు వంటి దేశ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలకు పరిష్కారాలను అందించడంలో విఫలమైన ప్రభుత్వం మరియు రాజ్యాంగ వ్యవస్థను దోపిడికి సాధనాలుగా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అందువల్ల, ప్రజలు మిలిటెంట్ పోరాటం మరియు సాయుధ తిరుగుబాటు మార్గాన్ని ఎంచుకునే పరిస్థితులు ఉన్నాయని,చివరికి ప్రజలే గెలుస్తారనేది చారిత్రక సత్యమని, గత రెండు సంవత్సరాలుగా పార్టీ ఎదుర్కొన్న తీవ్రమైన భౌతిక నష్టాలను అధిగమించడానికి మరియు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మా ప్రయత్నాలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రభుత్వాలు సృష్టిస్తున్న ఈ ఆరాచకానికి బలైపోవద్దని మా పార్టీ కార్యకర్తలు, ప్రజలు, శ్రేయోభిలాషులు మరియు విప్లవాత్మక మద్దతుదారులకు మేము విజ్ఞప్తి చేస్తున్నామని,ఈ క్లిష్ట పరిస్థితిని మా పార్టీ అధిగమిస్తుందనే నమ్మకం ఉందని లిఖించారు.

## తుఫాను ప్రభావంతో రైతులకు అపార నష్టం

నల్లబెల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గత రెండు రోజులుగా తుఫాను ప్రభావంతో బలంగా వీస్తున్న గాలుల వర్షాలతో వరి, మక్కజొన్న, పత్తి పంటలు వందల హెక్టార్లలో దెబ్బ తినడంతో పాటు పూర్తిగా నేలపై వాలిపోయాయి. మండలంలోని అన్ని గ్రామాల లో ప్రజలు రెండు రోజులుగా బిక్కుబిక్కుమంటూ ఇంట్లోనే జీవనం గడుపుతున్నారు. మరోపక్క ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తుందనే సమయంలో తుఫాన్ కారణంగా పూర్తిగా దెబ్బతినడంతో అన్నదాతలు లబోదిబోమంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ తుఫాను మరో 48 గంటలు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేయడంతో పాటు స్థానిక రెవిన్యూ అధికారులు సైతం ప్రజలకు తెలియజేయడంతో ప్రజలు రైతులు తగుజాగ్రత్తలు తీసుకుంటున్నారు. వరి చేలు వందల ఎక్టార్లలో నీట మునగడంతో పాటు ఇంకో 20 రోజుల్లో కోతకు వస్తుందని సమయంలో మోంథా తుఫాన్ రూపంలో వరిచేలంతా గింజలు రాలి పంటలు పూర్తిగా నేలకొరిగాయి ఈ సంఘటనతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి, మొక్కజొన్న పంటలు సైతం పూర్తిగా దెబ్బ తిన్నాయి. కూసిన మొక్కజొన్న పంటను రైతులు విక్రయించేందుకు తేమ శాతాన్ని తగ్గించడానికి అక్కడక్కడ ఆరపోయడంతో ఆ మొక్కజొన్న కల్లాలు సైతం పూర్తిగా నీట మునిగి తడిసి ముద్దయ్యాయి. తమ కష్టాన్ని నష్టాన్ని ఎవరికి చెప్పుకోవాలని రైతన్నలు బిక్కుబిక్కుమంటూ లబోదిబోమంటూ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ప్రభుత్వం వెంటనే సంబంధిత శాఖ అధికారుల ద్వారా పంట నష్టాన్ని అంచనా వేసి అన్నదాతలకు నష్టపరిహారాన్ని అందించడం తోపాటు తడిచి ముద్దయిన వరి ధాన్యాన్ని మక్కా జొన్నను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి అన్నదాతలను అన్ని విధాల ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నెక్కొండలో రాకపోకలకు అంతరాయం

నెక్కొండ, అక్టోబర్ 29, ప్రభాతవార్త

నెక్కొండ మండలంపై మొంథా తుఫాన్ విరుచుకుపడింది. మంగళవారం రాత్రి మొదలైన వర్షం బుధవారం వరకు కురిసిన భారీ వర్షాలతో మండలవ్యాప్తంగా చెరువులు, వాగులు పొంగిపొర్లాయి. పలు గ్రామాల్లో చెట్లు కూలిపోవడంతో రహదారులు మూసుకుపోయాయి. విద్యుత్ వైర్లు తెగిపోవడంతో చాలా గ్రామాలు చీకటిలో మునిగిపోయాయి.




## మార్కెట్ యార్డ్ కాంప్లెక్స్ భవన్‌కు నిధులు కేటాయించాలి

మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్





మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి మార్కెట్ యార్డులో కార్యాలయం అలాగే మార్కెట్ కాంప్లెక్స్ భవన్ లకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును అలాగే రాష్ట్ర ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను హైదరాబాదులోని మంత్రుల చాంబర్లలో బుధవారం మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు ఆయన స్థానిక విలేకరులతో తెలిపారు.

## మహిళ సమాఖ్యకు రుణాలు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు లో నూతనంగా ఏర్పాటైన శ్రీధర్ బాబు మహిళా సమాఖ్య, సోనియాగాంధీ మహిళా సమాఖ్య, ఇందిరా గాంధీ సమాఖ్య లకు రుణాలు మంజూరు చేయాలని. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహ్మద్ షాకీర్ సిద్దికి బుధవారం మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రం అందజేశారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రుణాలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి రుణాలు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు షాకీర్ తెలిపారు.

## ఎంపీడీఓను సన్మానించిన కాంగ్రేస్ నాయకులు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి ఎంపీడీఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సురేష్ ను పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ల శ్రీధర్,కాంగ్రెస్ నాయకులు చిలివేరి దిలీప్ గౌడ్,గంగాధర్,కార్తీక్,అనిల్, రాజేందర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తూకం వేసిన దాన్యాన్ని మిల్లుకు తరలించాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

కొనుగోలు కేంద్రములో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లుకు తరలించాలని డి పి ఎం మాణిక్ రెడ్డి నిర్వాహకులను ఆదేశించారు. మండలములోని వల్లంపట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయనతో పాటు స్థానిక తహసీల్దార్ ఫారూక్ సందర్శించారు.సెంటర్ నిర్వాహకులకు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు.తూకం వేసిన ధాన్యం తడవకుండా అవసరమైతే తాటిపత్రు లను నిలువ పెట్టుకోవాలని సూచించారు.తేమ శాతం వచ్చిన రైతు వరి ధాన్యాన్ని వెంట వెంట తూకం వేసి మిల్లుకు తరలించాలని పేర్కొన్నారు.తూకములో తేడాలు రాకుండా చూడాలని తెలిపారు.మిల్లుకు తరలించిన ధాన్యం ట్రక్ షీట్లు సరిగా చూడాలని, తేడా వస్తే చర్యలు తప్పవని సూచించారు.రైతుకు ఎట్టి పరిస్థితిలో ఇబ్బందులు రాకుండా



తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో ఆర్డినేటర్ లావణ్య, నిర్వాహకులు మంజుల, జ్యోతి,అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షం తడిసిన ధాన్యం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములో ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి సెంటర్ లలో ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.దాదాపు అన్ని గ్రామాల్లో రైతులు ఆరబోయడానికి తరలించిన ధాన్యం సరైన వసతులు లేక పూర్తిగా నీటి పాలైంది. ప్రభుత్వం కనీసం టార్పాలిన్ లు అందించే పరిస్థితి లేక రైతు ఏమి చేయాలో పాలుపోవడం లేదు.వరి ధాన్యం చుట్టూ నీరు చేరడముతో వాటిని తొలగించే ప్రయత్నంలో రైతు నానా తంటాలు పడుతున్నాడు.గత వారం రోజుల నుండి ఆకాశం మేఘావృతంగా ఉండటంతో దాన్యం ఆరబోసే పరిస్థితి కూడా లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండు రోజుల నుండి మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రముపై ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడముతో రైతులు ఏమి చేయాలో తోచక ఆరుగాలం శ్రమ నీటి



పాలౌతుందని కన్నీటి పర్యంతం అవుతున్నాడు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలనీ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.




## మెడికల్ సీటు సాధించిన గౌడ బిడ్డ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బొంగోని జ్యోతి సత్య నారాయణగౌడ్ ల కూతురు నిశిత తొలి ప్రయత్నం లోనే మెడికల్ సీటు సాధించి ంది. మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిందని తల్లిదండ్రులు తెలిపారు.చిన్నప్పటి నుండి చదువుపై మక్కువ ఎక్కువ ఉన్న నిశిత ఎటువంటి శిక్షణ లేకుండా ఎం బి బి ఎస్ సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్తులు నిశితను అభినందించారు.

## ఆత్మ గౌరవ నిరసన విజయవంతం చేయాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మ గౌరవ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మాదిగ సోదరులు మంగళవారం పిలుపునిచ్చారు.ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్,మంద రాజు,గుండ్రేటి రాజు,కాసుపాక సురేష్,సావనపెల్లి శంకర్,బడుగు లింగం మాదిగ,తడ్కపెల్లి రాములు,సంపతి కొమురయ్య,ఎర్ర దేవరాజు,సావనపెల్లి ప్రభాకర్,బోయిని మహేష్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరి కోతలు మొదలు పెట్టని రైతులు మూడు రోజులు వాయిదా వేసుకోవాలి**

**కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చూసుకోవాలి**

**ప్రాజెక్టులు, పరిసర ప్రాంతాల్లో అధికారులు ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి**

**ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలిజిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్తతుఫాన్ నేపథ్యంల**

జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు.ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు.రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు



అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలగ కుండా ఏర్పాటు చేయాలని ఆదేశి ం మొదలు పెట్టని రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసు కోవాలని కోరా రు. ప్రాణ, ఆస్తి, పశు వుల నష్టం వా టిల్లకుండా చూ డాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికీ తీసుకురావాలని సూచించారు వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర మైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.కంట్రోల్ రూం అందుబాటులో..కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## యువతి వివాహానికి టేకు మంచాల వితరణ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని దాచారం గ్రామ పరిధిలో గల బో టిమీదిపల్లెలో కీర్తి శేషులు బాలవ్వ ఎల్లయ్య కూతురు నాగమణి రాజిరెడ్డి వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి మంగళవారం టేకు మంచాలు అందించారు.దాదాపు పది వేల రూపాయల వస్తువులను అందించామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,నవీన్,శ్రీకాంత్, రవి,మహేందర్,పర్శరాములు,రాజు,కనకయ్య,బాబు పాల్గొన్నారు.

## బాలమిత్ర అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 న రాష్ట్ర స్థాయిలో ప్రతిభ గల విద్యార్థుల కు అవార్డుల ప్రధానం జరుగుతుందని వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ బుధవారం తెలిపారు. 14 సంవత్సరాల వయసు గల విద్యార్థులు దేశభక్తి పాటలు,భరతనాట్యం, గిటార్,కీబోర్డు ప్లేయింగ్, ఫ్లూటు,పర్వతారోహన,యోగా,చిత్రలేఖనం, కారూ ్టన్స్,కవిత్వం,జానపద నృత్యం,జానపద పాటలు,మిమిక్రీ,మ్యాజిక్,సైకిలింగ్,వాలీబాల్, కబడ్డీ,కోకో, బ్యాట్మెంటన్,చెస్, ఫుట్ బాల్,రన్నింగ్,జాతీయ సమైక్యత శిబిరం,కరాటే,కూచిపూడి,కోలాటం,తబలా,బతుకమ్మ,స్విమ్మింగ్,బాస్కెట్ బాల్ రంగాలలో మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.ధరఖాస్తు చివరి తేదీ 5.11.2025 రోజు సాయంత్రం 5 గంటల వరకు స్వీకరించబడునని తెలి పారు.కావున నైపుణ్యం గల విద్యార్థులు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లతో పాటు బయోడేటా దరఖాస్తు దారుని ఫోటో జత చేసి పోస్ట్ ద్వారా పంపించాలని సూచి ంచారు.వలస సుభాష్ చంద్ర బోస్ రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక ఇంటి నెంబర్ 292 గ్రామము కూరెల్ల,కోహెడ మండలం,సిద్దిపేట జిల్లా సిద్దిపేట జిల్లాకు పంపించాలని కోరారు.



## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములో కురుస్తున్న అతి భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ ఫారూక్ సూచించారు.అంతేకాకుండా అన్నపూర్ణ రిజర్వాయర్ సర్ఫెజ్ గేట్ లు ఎత్తి నీటిని అనంతారం చెరువు లోకి విడుదల చేసే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాల ప్రజలు,రైతులు జాగ్రత్త గా ఉండాలని పేర్కొన్నారు.అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రభుత్వ దిష్టిబొమ దహనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

ఎబివిపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను శవయాత్రగా నిర్వహించి దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ సునీల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజు 8500 కోట్లను పెండింగ్ లో పెట్టిందని తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని పేద విద్యార్థుల దగ్గరి నుండి ఫీజులు వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అనంతరం ఏబివిపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను



విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర్ కార్యదర్శి నిఖిల్ , జిల్లా హాస్టల్ కన్వీనర్ మారుతి , జిల్లా కన్వీనర్ విశ్వంత్ , జోనల్ ఇంచార్జ్ , మనోజ్ , సిద్ధార్థ, మణిదీప్ , హర్ష , తిరుపతి , కార్తీక్ , మహంత్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- ◆100 కోట్ల ప్రభుత్వ ఆస్తులు పరిరక్షించడం మనందరి బాధ్యత.
- ◆రూ.100 కోట్ల విలువైన ఆస్తిని మున్సిపల్ స్వాధీనం చేసుకోవాలి
- ◆మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ ఆస్తులు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెసు నాయకులతో కలిసి బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూజగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలోపెట్రోల్, డీసెల్, కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం సర్వే నంబర్ 138 లో 20 గుంటల స్థల వివాదం పై మున్సిపల్ వేసిన బాలే వీరేశం సబ్ కమిటీ కి కూడా కి బాల సమర్పించలేదు అన్నారుయాజమాన్య హక్కులను న్యాయస్థానం లో ధృవీకరించుకోలేదు అన్నారు దారం వీర మల్లయ్య వారసులు యాజమాన్య హక్కుల కోసం కోర్టులో ఏనాడు దావా ఎందుకు వేయలేదు అన్నారు. మున్సిపాలిటీ చేసిన తీర్మానం 140 రద్దు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందనీ, కోర్టు పేర్కొంది అన్నారుతను వేసిన రిట్ లకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, మున్సిపల్ తీర్మానం రద్దు చేశారనడం అక్షరాల తప్పు అన్నారు. 2004 లో జీ ఆర్ దేశాయ్ చైర్మన్ గా ఉన్నప్పుడు పెట్రోల్, డీసెల్, కిరోసిన్ పంపు ఏర్పాటు కోసం ఇచ్చిన స్థలము మినహా మిగిలిన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కౌన్సెల్ తీర్మానం



చేశారు. అన్నారు1952 లో డాక్యుమెంట్ భూ కేటాయింపు అమలు చేసినట్లు చెబుతుండగా1958 పత్రం గా గుర్తించారు. అప్పుడు కూడా జిరాక్స్ మాత్రమే సమర్పించారు ఎందుకు ఆ విధంగా చేశారు అన్నారుపెట్రోల్, డీజిల్, కిరోసిన్ బంక్ ఏర్పాటు కోసం మాత్రమే భూ కేటాయింపు చేశారు అన్నారు. యాజమాన్య హక్కులు సివిల్ కోర్టులో తేల్చుకోవాలని కోర్టు సూచించింది అన్నారు. బాధ్యత గల పౌరుడిగా, ప్రభుత్వ స్థలం రూ.100 కోట్ల విలువ చేసే ఆస్తిని స్వాధీనం చేసుకొనుటకు చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరాను. మున్సిపాలిటీ స్వాధీనం చేసుకోనీ, ప్రజా అవసరాలకు ఉనయోగించాలి అన్నారు ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం, ఆక్రమణలను తొలగించడానికి సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో హైడ్రా ఏర్పాటు చేశారు అన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పోలాసా నందయ్య బండ శంకర్ దుర్గయ్య జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి ్మ దేవేందర్ రెడ్డి స్వామి రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వాహనదారుల భద్రతలో సరికొత్త ఆవిష్కరణ

**డాడిస్ రోడ్ ఆప్‌డాడిస్ రొడ్ స్టిక్కర్ ఆవిష్కరించిన ఎస్సై గీత**

సారంగాపూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లో నూతనంగా ప్రారంభించిన డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ ను సారంగాపూర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఏస్.ఐ గీత రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి లు డాడిస్ రోడు వెహికల్ సేఫ్టీ క్యూఆర్ డెక్కల్ స్టిక్కర్ గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి ప్రమాదలు జరిగిన అత్యవసర సమయంలో వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోనీ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వెహికల్ పై అంటించుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుప్రక్కల వారు మన బంధువులకు సమాచారం తెలియజేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బ్లడ్ అవసరమైన వైద్య సేవలు ,వాహనాల రాంగ్ పార్కింగ్ చేసిన అలర్ట్ మెసేజ్ వస్తుందన్నారు. మండల ఏస్.ఐ గీత రెడ్డి మాట్లాడుతూ డాడిస్ రోడ్ యాప్ ఒక అద్భుతమైన ఆవిష్కరణ అని గోల్డెన్ అవర్స్ లో అత్యవసర సమయాలలో వాహన దారులకు రక్షణ కవచంల ఉపయోగపడి ప్రాణాలు కాపాడుకోవడానికి సహాయకరిగా ఉంటుందని, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా యప్ ఉపయోగపడుతుందని, డాక్యుమెంటేషన్ స్టోరేజ్, బ్లడ్ బ్యాంకు సేవలు చాలా అద్భుతం అని ఇటువంటి యాప్ తయారు చేసిన యాజమాన్యానికి, జగిత్యాల జిల్లా డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి లకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ లకు అభినందనలు తెలిపారు. అనుకోని ప్రమాదాల భారి నుండి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ ఆప్ ను డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ ను మండలం లో అన్ని రకాల వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరుఉపయోగించుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ అర్రే ప్రేమనందం ,వెంకటేష్, గంగయ్య పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టం

ధర్మపురి, ప్రభాతవార్త

మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం చోటు చేసుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్మపురి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి వర్షం కురవగా, బుధవారం సైతం పలుసార్లు వర్షం కురిసింది. అకాల వర్షాలతో చేతికి వచ్చిన వరి పంట నేల రాలుతుందని, పత్తి పంట సైతం పాడవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల విషయంలో చెడగొట్టు వర్షాలని పేర్కొంటూ, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జగిత్యాల వార్త



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసిన నూతన డిపివో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రూప్ 1 నియామకాల లో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన డిపివో వై. రేవంత్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ నేపథ్యంలో నూతన డిపివో గా ఉద్యోగం సాధించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా నూతన డిపివోకు అంకితభావంతో విధులు పట్ల బాధ్యతలు నిర్వర్తించాలని ప్రభుత్వం అందించే పథకాలను అర్హులైన ప్రజలకు కలెక్టర్ ఆదేశాల మేరకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా కలెక్టర్‌ను కలిసిన నూతన ఎంపిడిఓలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గ్రూప్ 1 నియామకాల లో భాగంగా జగిత్యాల జిల్లాకు కేటాయించిన ఎంపిడిఓలు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు, ఈ నేపథ్యంలో నూతన ఎంపిడివోలను అభినందించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడివో లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన ప్రజలకు చేరవేస్తూ అంకితభావంతో విధులను బాధ్యతగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో గౌతమ్ రెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో నరేష్, డిపివో మదన్ మోహన్, పాల్గొన్నారు.



# రన్ ఫర్ యూనిటీఖి విజయవంతం చేయండి: కరీంనగర్ సీపీ పిలుపు

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

భారతదేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఖిరన్ ఫర్ యూనిటీఖి కార్యక్రమాన్ని



నిర్వహించనున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31న ఉదయం 6 గంటలకు ఈ పరుగు అలుగునూర్ చౌరస్తా వద్ద ప్రారంభమై, ఎన్టీఆర్ విగ్రహం, కమాన్ చౌరస్తా, బస్టాండ్ మీదుగా సాగి, పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముగుస్తుంది.ఈ ఖిరన్ ఫర్ యూనిటీఖి లో పాల్గొనదలిచిన వారు తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ పరుగులో పాల్గొనే ప్రతి సభ్యుడికి ఒక టీ షర్ట్ అందజేస్తామని తెలిపారు.కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల యువతీ యువకులు , ప్రజలు అధిక సంఖ్యలో ఈ పరుగులో పాల్గొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపి గౌష్ ఆలం కోరారు.

# మండలాన్ని ముంచిన మొంథా తుపాన్

## ఎడ తెరిపి లేకుండా వర్షం,

## రైతన్నల విల విల

## కేంద్రాల్లో తడిసిన ముద్ద అయిన వరి ధాన్యం

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

ఒక్క రోజులోనే ఊహించని వర్షం చిగురుమామిడి మండలాన్ని మొంథా తుపాన్ రూపంలో ముంచి వేసింది. ఆరుగాలం శ్రమించి పంట పూర్తిగా చేతికి వచ్చిన అతి తొందరలోనే కళ్ల ముందే వర్షానికి తడిసి ముద్దయింది.



బుధవారం రోజంతా కురిసిన అతి భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఉంచిన ధాన్యం, ఇంకా పంట కోతకు వచ్చి, కోయకుండా ఉంచిన వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయ తదితర పంటలు వర్షానికి పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులు గొల్లుమంటున్నారు. మండల వ్యాప్తంగా కురిసిన ఈ అతి భారీ వర్షానికి జన జీవనం పూర్తిగా స్థంభించి పోయింది. ప్రజలు ఈ వర్ష దాటికి ఇళ్ళకే పరిమితం అయ్యారు. ఇందుర్తి నుండి కోహెడ కు వెళ్లే రోడ్డు వాగు ఉప్పొంగడం తో రాకపోకలు నిలిచి పోయాయి. ప్రమాదకర స్థాయిలో వరద నీరు ప్రవహిస్తున్న కారణం చేత ఇండ్ల నుండి ఎవరు బయటకు రావద్దని, రైతులు అతి జాగ్రత్తలు పాటించాలని పోలీస్ శాఖ కోరుతుంది. వర్ష నష్ట వివరాలు ఇంకా పూర్తిగా అందవలిసి ఉన్నవి.

# గూడూరు లో గ్రామసభ

## -- ఎంపి నిధులతో రూ. 5 లక్షలతో హెల్త్ సెంటర్

## కాంపౌండ్ నిర్మాణానికి తీర్మాణం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశం స్పెషల్ ఆఫీసర్ మండల తహశీల్దార్ సురేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి చైతన్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వివిధ రకాల సమస్యలను గ్రామ



కార్యదర్శికి విన్నవించుకున్నారు. ఈ సమస్యలపై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఎంపి నిధుల ద్వారా మంజూరైన ఐదు లక్షల రూపాయలతో హెల్త్ సెంటర్ కాంపౌండ్ నిర్మించడానికి తీర్మానం చేయడం జరిగింది. అదే విధంగా గ్రామంలో ప్రధాన రోడ్లపై నిర్మించిన ర్యాంపులు, ఇతర కట్టడాలను తొలగించడానికి నిర్ణయం తీసుకొని తీర్మానం చేశారు. గ్రామంలో కొత్త ఇళ్ల నిర్మాణం చేయువారు, పేరు మార్పిడి చేసుకునేవారు, సంబంధిత వెబ్ సైట్ లో చేసుకోవాలని కార్యదర్శి చైతన్య సూచించారు. గ్రామంలో శానిటేషన్, డ్రైనేజీ, నీటి సరఫరా వంటి సమస్యలపై చర్చించి, సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతిరోజు పనులు జరిగే విధంగా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఉపాధ్యాయులు, హెల్త్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, గ్రామ ప్రజలు, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఎలక్ట్రిసిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి

## -- ఎస్ఐ తిరుపతి

*వీణవంక, ప్రభాత వార్త:*

విద్యార్థులు చెడును విడనాడి సత్ప్రవర్థనతో మెలగాలని ఎస్ఐ ఆవుల తిరుపతి అన్నారు. వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తుగా స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు జాతీయ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ అనే అంశం పై స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. అంతే కాకుండా విద్యార్థులు విద్యార్థి దశలో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా, మంచి ప్రవర్తనతో ముందుకు సాగుతూ గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీనికి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, ఎస్ఐ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు భాస్కర్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరు చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వ ర్టులు దాటువద్దని,నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయ వద్దని,అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు...

# గుడిలో రాజకీయాలా?

## దేవుడు పార్టీలకు అతీతం..

## కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకోవడం అవివేకం

## బీ ఆర్ ఎస్ నేత పొన్నం అనిల్ గౌడ్

*తిమ్మాపూర్: ప్రభాత వార్త:*

అధికారం ఉందని కాంగ్రెస్ నాయకులు బడిలో గుడిలోనూ రాజకీయాలు చేస్తున్నారనీ బీఆర్ఎస్ నేత. మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ విమర్శించారు. మన్నెంపల్లి గ్రామంలోని పురాతన శివాలయానికి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఏకపక్షంగా కమిటీని ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేవుడు ఎవరు ఒకరికి సొంతం కాదని పేర్కొన్నారు. గ్రామంలోని ఆలయాలకు ఏండ్లుగా అన్ని వర్గాల ప్రజలు, కుల సంఘాలు కలిసి ప్రజా ఎన్నికల ద్వారా నిర్వాహక కమిటీలను ఏర్పాటు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ఆనవాయితీకి భిన్నంగా ఈ సారి గ్రామస్తులతో ఎలాంటి సంప్రదింపు లేకుండా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి, తమ పార్టీకి చెందినవారినే చైర్మన్, డైరెక్టర్లుగా నియమించడం వారి అహంకారానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ



ఆలయ వ్యవహారాలను రాజకీయ లాభం కోసం ఉపయోగించడమంటే సిగ్గుచేటు అని పేర్కొన్నారు. అధికార అహంకారంతో గ్రామంలో విభేదాలు రేకెత్తించడానికి ప్రయత్నించకూడదని హెచ్చరించారు. కమిటీని వెంటనే రద్దు చేసి, ఎప్పటిలాగే గ్రామ ప్రజల అంగీకారంతోనే కొత్త కమిటీ ఎన్నికలు నిర్వహించాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు కాంగ్రెస్ ను వెంటాడతాయని హెచ్చరించారు.

# మానేరు వాగు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -- ఎస్ఐ తిరుపతి

*వీణవంక, ప్రభాత వార్త:*

తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దిగువ మానేరు ఆనకట్ట ఎగువ ప్రాంతలలో కురుస్తున్న వర్షాల వరద నీరు, మిడ్ మానేరు నుండి వస్తున్న వరద నీరు దిగువ మానేరులోకి చేరడంతో క్రమంగా నీటి మట్టం పెరిగి గరిష్ట స్థాయికి చేరుకొన్నందున నేడు స్పిల్ వే గేట్లు దిగువకు ఎత్తివేసినందున నీటి ప్రవాహం కొనసాగుతునందున మానేరు నదికి వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఆవుల తిరుపతి బుధవారం కోరారు. ఈ సందర్భంగా పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టేవారు, రైతులు, ఇసుక ట్రాక్టర్ల యజమానులు, సామాన్య జనం మానేరు వాగుతో పాటు చెరువులు, కుంటల వద్దకు వెళ్లకూడదని విజ్ఞప్తి చేశారు. పాత



గృహాల్లో ఉండే వారు వేరే చోట ఉండాలని, ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన మాకు సమాచారం అందించాలని, మానేరు నది వరద, తుఫాన్ ఉన్నన్ని రోజులు ఈ హెచ్చరికలు కొనసాగుతాయని ఎస్ఐ వివరించారు.

## రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### -- కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

మద్దతు ధర ప్రకారం రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్ అన్నారు. మండలంలోని శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, నేరెళ్ల, పంగిడిపల్లి, మర్రిపల్లిగూడెం, గుండేడు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరవీందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న " ముందా తుఫాన్ " వలన తడిసిన ధాన్యం ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, పండించిన ధాన్యం డబ్బులతో పాటు, బోనస్ సత్వరమే ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఐకెపి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండెపు చరణ్ పటేల్, కెత్తే విజయేందర్, దయాకర్, యాకూబ్ పాషా, లింగయ్య, మొగిలయ్య, దూడ శ్రీకాంత్, నాంపల్లి ప్రభాకర్, ప్రజాపతి, రాములు, అనిల్, కనకరత్నం, డాక్టర్ విజయేందర్, డాక్టర్ రాజు, సురేంద్రరాజు, ఉపాసికృష్ణ, ఏపీఎం లలిత దేవి, క్లస్టర్ వైస్ సిసిఎస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, ఐకెపి సిబ్బంది, అన్ని గ్రామ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణంలోని కోర్టు సముదాయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం బుధవారం న్యాయమూర్తులు పిబి. కిరణ్ కుమార్, పద్మ సాయి శ్రీలు మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అంతేకాకుండా వాటిని పరిరక్షించాలని, అప్పుడే పర్యావరణం బాగుంటుందన్నారు.

**-- మెగా హెల్త్ క్యాంపు...**

కోర్టు ఆవరణలో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, ఉద్యోగులకు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు, డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనా, డాక్టర్ శైలజలు న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి పలు ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాధి రాకముందే జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ బి. కిరణ్, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.





## విద్యాశాఖలోని సమస్యలను ప్రభుత్వం పూర్తిగా పరిష్కరించాలి

### -- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంపై ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యంతో విద్య వ్యవస్థ కుంటూ పడిపోయిందని, వెంటనే విద్యాశాఖలోని సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇటీవల వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన శ్రీ వర్షిత కుటుంబాన్ని ఆయన సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వల్లనే రాష్ట్రంలో గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో న్యాయం జరిగే వరకు బిజెపి అండగా ఉంటుందని అన్నారు. వంగర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న శ్రీ వర్షిత ఆత్మహత్య విషయంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అవసరాలను తీర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఫుడ్ పాయిజన్ లు శర మామూలుగా మారిపోయాయని అన్నారు. విద్యాశాఖను చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ పాఠశాలను చక్కదిద్దాలనే ఆలోచన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, సర్కార్ బడులు, రెసిడెన్షియల్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న శ్రీ వర్షిత విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల ప్రధాన కార్యదర్శులు మోడెపు వినయ్, కొండాల్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య రెడ్డి, బండారి లావణ్య, మధు, గంగిశెట్టి ప్రభాకర్, వరదేశ్వర్, కుమార్, రాజిరెడ్డి, బాల్ రెడ్డి, గాలయ్య, శ్రీనివాస్, పంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## మొంథా తుఫాన్‌తో.. తడిసి ముద్దయిన హుజురాబాద్ డివిజన్

### నీటిలో మునిగిన పంట పొలాలు..

### జలమయమైన లోతట్టు ప్రాంతాలు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు హుజురాబాద్ డివిజన్ తడిసి ముద్దయిపోయింది. ఎక్కడ చూసిన రైతులు కోసిన వరిపంటలు అటు మార్కెట్ యార్డులు, ఐకెపి కేంద్రాలలో వరిధాన్యం కుప్పలు, వరకులు వేసి కప్పిన తడిసి



ముద్దయిపోయాయి. పలు మండలాల పరిధిలో వందలాది ఎకరాలలో చేతికి వచ్చిన వరిపంట నేలపై పడిపోయి, అనేక చోట్ల నీటమునిగాయి. హుజురాబద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ, మామిండ్లవాడ, గ్యాస్‌గోదాం ఏరియా, హుజురాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై నీరు వీపరీతంగా ప్రవహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, దుర్గా కాలనీ, కృష్ణకాలనీ, గణేష్‌నగర్ లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. హౌసింగ్ బోర్డు, అంబేద్కర్ కాలనీ ప్రజలు డ్రైనీజీ నిండి ప్రవహిస్తుండడంతో ఎప్పుడు ఇండ్లలోకి వస్తాయోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ తెల్లవార్లు కాలం గడిపారు. వర్షం ఎకదాటిగా కురుస్తుండడంతో ఎవరు బయటకు రాని పరిస్థితులు దాపరించాయి. గ్రామాలలో కోతకు వచ్చిన వరిపంటలు నీట మునగడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. హుజురాబాద్ చిలుక వాగు, రంగనాయకుల గుట్ట, చెల్పూర్ వాగు, మల్యాల వాగు పొంగిపొర్లుతున్నాయి. రెండు రోజులుగా పశువులు, మేకలు, గేదేలు, గొర్రెలు, పశుపక్షాదులు మేత కోసం బయటికి రాకుండా మట్లకే పరిమితమైపోయాయి. దీనికి తోడు ఈదురుగాలులు వీస్తుండడంతో వృద్ధులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని, వరి పొలాల కోతలు వాయిదా వేసుకోవాలని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిలు విజ్ఞప్తి చేసారు.



# సింగరేణి ఆర్జీ 1లో స్ట్రక్చర్ మీటింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులతో, ఏరియా వివిధ విభాగాల అధికారులతో జిఎం డి.లలిత్ కుమార్ అధ్యక్షతన స్ట్రక్చర్ మీటింగ్ బుధవారం జరిగింది. గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పరిష్కారం జరిగినవి, జరగాల్సి ఉన్న వాటికి సానుకూల వాతావరణంలో చర్చించారు. గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. 5వ ఇంక్లయిన్ ఏరియాలో ఉన్న సింగరేణి కమ్యూనిటీ హాల్‌ను రిపేర్ చేసి నడపాలని, లేకపోతే కొంత మంది రాజకీయ నాయకులు ఆక్యుపై చేసుకునే అవకాశం ఉందన్నారు. జిడికె 11వ గని కార్మికులు డ్యూటీకి పోతున్న దారిలో వర్షాలు పడుతున్నందు వలన ఆ దారి మొత్తం బురదమయంగా మారిందని, వాహనాలు దిగబడి కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, సిసి రోడ్డు వేయాలని విజ్ఞప్తి చేశారు. పవర్ హౌస్ కాలనీ, జిఎం కాలనీ, గాంధీనగర్ కాలనీలలో చెత్త రోడ్ల మీద పోస్తున్నారని, చెత్తకుండీలు పగిలిపోయాయని, డంప్ యాడ్‌లో ఉన్న కుండీలు పెద్దగా కట్టివ్వాలని, చెత్త బయటకు రాకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యాక్టింగ్ చేస్తున్న కార్మికులకు 190 మస్టర్లు గత మూడు సంవత్సరాలలో ఏదో ఒక సంవత్సరంలో ఉండాలని ఉందని, ఇది లేకుండానే అర్హత ఇవ్వాలన్నారు. యాక్టింగ్ చేస్తున్న బిసి కులాలకు చెందిన కార్మికులకు గత మూడు సంవత్సరాలలో 150 యాక్టింగ్‌ను మస్టర్లు ఉండాలని ఉందని, దీనిని 150 నుండి 100 యాక్టింగ్ మస్టర్లకు తగ్గించాలని, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారికి గత మూడు



సంవత్సరాలలో కలిపి కనీసం 75 యాక్టింగ్ మస్టర్లు ఉండాలని ఉందని, కానీ వారికి 60 యాక్టింగ్ మస్టర్లకు తగ్గించి ఇవ్వాలని, దీని వలన యాక్టింగ్ చేసే కార్మికులకు ప్రమోషన్స్ వచ్చే అవకాశం ఉంటుందని, యాక్టింగ్ మస్టర్లు తగ్గించాలన్నారు. అదేవిధంగా పలు సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, ఎస్ఓటూజిఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఎల్.రమేష్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, అధికారులు బీమా, జితేందర్ సింగ్, వరప్రసాద్ ధనలక్ష్మి భాయి, ఫైడిశ్వర్, సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హన్మంత రావు, వీరారెడ్డి, ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, మహేష్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, విజయ లక్ష్మి, మల్లికార్జున్ తదితరులున్నారు.

# పెద్దపల్లిని అభివృద్ధిలో ఐకాన్‌గా నిలుపుతా

- ■పట్టణ అభివృద్ధికి రూ. 62.23 కోట్లు మంజూరు
- ■ఈ నిధులతో 8 ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతాం
- ■ ప్రజల అండతో రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెస్తాం
- ■మరింత అభివృద్ధి చేస్తాం
- ■పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రానికే ఐకాన్‌గా నిలుపుతానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 732 ద్వారా రూ.62 కోట్ల 23 లక్షలు మంజూరు అయినట్టు వెల్లడిరచారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యుఐడిఎఫ్) ద్వారా ఈ నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎనిమిది ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ అమలు చేస్తున్నట్టు వివరించారు. రానున్న రోజుల్లో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కేంద్రమైనటువంటి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు



మౌలిక సదుపాయాలను పెంచేందుకు శాయశక్తుల, సాధ్యమైనంత మేరకు కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అడిగిన వెంటనే నిధుల మంజూరు కి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల అండతో రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెస్తాం.. మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఉద్యోగుల టర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించేలా చర్యలు

- ◆డిజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు
- ◆పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



టర్మినల్ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి ఆర్జీ 2 డిజిఎం పర్సనల్ పి.అరవింద్ రావు సూచించారు. బుధవారం సింగరేణి ఆర్జీ 2 పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్స్ ఉద్యోగి పదవి విరమణ చేసిన రోజునే అందించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గైర్హాజరుపై నూతనంగా విడుదలైన సర్క్యులర్ గురించి సంక్షేమధికారులకు వివరించారు. అలాగే ఈ సమావేశంలో డిపెండెంట్ ఉద్యోగాలు, కోర్ట్ కేసులు, ఉద్యోగుల ప్రమోషన్స్ అంశాల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డివైపిఎం వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.సాధన్, సంక్షేమాధికారులు సాయి క్రిష్ణ, అజీజ్, నరేష్ తదితరులున్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ సిఎస్ఆర్ సిడి ద్వారా దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ప్రాజెక్ట్ పరిసర గ్రామాల మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 3 నెలల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. సాయి సేవా సమితిలోని ఒకేషనల్ ట్రైనింగ్ సెంటల్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటోతో నవంబర్ 7 లోపు దరఖాస్తు చేసుకోవాలని, 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలు అర్హులని పేర్కొన్నారు. 50 మంది మహిళలకు మాత్రమే శిక్షణ కల్పించడం జరుగుతుందని, మరిన్ని వివరాల కోసం జి. కార్తీక్ 8106044670, చిలుముల శంకర్ 9794180335 తెలిపారు.

# పెద్దపల్లి వార్త

## మానేరు డ్యాం గేట్లు తెరవడంతో అప్రమత్తంగా ఉండాలి.. ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల మానేరు నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, జాగ్రత్తలు పాటించాలి పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 29.10.2025 మధ్యాహ్నం 12:00 గంటలకి స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు లోయర్ మానేరు డ్యాం కరీంనగర్ గేట్లు తెరుస్తున్నామని ఇరిగేషన్ అధికారులు పత్రికా ప్రకటన చేసినారు లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో గత రెండు రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు అలాగే మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరుతుంది దీనితో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతుంది కావున తేది. 29.10.2025 మధ్యాహ్నం 12:00 గంటలకి స్పిల్వే వరద గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు దిగువన ఓదెల మండలంలోని మానేరు నది పరివాహక గ్రామాలైన గుంపుల గ్రామం శ్రీ రామభద్ర దేవాలయం దర్శనం కోసం వచ్చే భక్తులు, గుంపుల, ఇందుర్తి, బాయమ్మపల్లి, రూప్ నారాయణపేట, పొత్కపల్లి, మడక ,కనగర్తి, కేశవాపూర్, గుండ్లపల్లి గ్రామాల ప్రజలు రైతులు రైతు కూలీలు పశువుల కాపరులు చేపలు పట్టేవారు లోతట్టు ప్రాంతాల వారు మానేరునదిని దాటే ప్రయత్నం చేయవద్దని అలాగే భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాలకు పోవద్దని రోడ్లు దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు అదేవిధంగామండలంలో ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:



మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు పితృ వియోగం కలుగగా, హైదరాబాద్ నానాక్రాంగూడలోని వారి నివాసంలో బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ ముఖ్య అధికార ప్రతినిధి జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ బుధవారం పరామర్శించారు. మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ చిత్ర పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేదరి సంఘం సంయుక్త కార్యదర్శి ఎనుమనగండ్ల సమ్మయ్యతోపాటు తదితరులున్నారు.

## వ్యాస రచన పోటీల్లో విజేతలకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవ వేడుకల్లో భాగంగా గత నెలలో కాలనీలోని స్పందన స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సన్మానం చేసి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, కాలనీ సమితి కన్వీనర్ నూక రమేష్, సమితి సభ్యులు సుబ్బారావు, మల్లయ్య, బాణాల లక్ష్మీనారాయణ, ధరణి లక్ష్మణ్, ఆనంతుల రాజు, భాస్కర్, స్పందన స్కూల్ ప్రధానాచార్యులు ఓదెలు, రవీందర్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానాచార్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సారధి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అభివృద్ధి సారధి అని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 18 లక్షల 40000 నిధులను మంజూరు చేయగా వారు పలువురు నాయకులతో కలిసి భూమి పూజ చేసి నా అనంతరం వారు మాట్లాడారు విద్యారంగానికి ఎమ్మెల్యే ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని విద్యార్థులు విద్యలో రాణిస్తే భవిష్యత్తులో కూడా రాణిస్తారని అన్నారు అందుకే చొప్పదండి నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తున్నారని తెలిపారు ఈ సందర్భంగా కొలిమి కుంట గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య



కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం గౌడ్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ ఆకుల సతీష్ ముధం తిరుపతి గౌడ్ సత్తు నరసయ్య నిర్మట్ల మల్లేశం సత్తు శ్రీనివాస్ తాళ్లపల్లి తిరుపతి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అన్నదాతలకు అండగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్

- ధాన్యం కుప్పలపై తానే స్వయంగా టార్పాలిన్లు కప్పిన వైనం
- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రైతులకు సహకారం
- ప్రశంసించిన రైతులు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని జువారి చొక్కా రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నదాతలకు అండగా నిలుస్తూ పలువురి ప్రశంసలను అందుకుంటున్నారని చెప్పడానికి ఈ సంఘటన నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బుధవారం మధ్యాహ్నం భారీగా వర్షం కురుస్తున్న తరుణంలో ఆయన తన ఛాంబర్ లో కూర్చున్న వ్యక్తి మార్కెట్ యార్డులోకి తలుచుకుంటూ వచ్చి అన్నదాతలు పోసిన దాన్యం కుప్పలపై తానే స్వయంగా టోర్ఫండ్లను కప్పి గాలికి లేచిపోకుండా బండలు ఇటుకలు పేర్చారు కొందరు దర్పంతో చాంబర్ నుండి బయటికి రాకుండా ఉండేవారే ఎక్కువగా ఉంటారు కానీ అన్నదాతలు పడుతున్న కష్టాలను కన్నీళ్లను ఆయన స్వయంగా అర్థం చేసుకున్నాడని స్పష్టంగా అర్థమవుతుంది భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎలాంటి గొడుగు పట్టుకోకుండా ధాన్యం కుప్పలపై టార్ఫిలను కప్పారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అన్నదాతల కష్టాలు తనకు తెలుసని ప్రతి రైతు తప్పనిసరిగా టార్ఫిలను కప్పుకోవాలని అందుబాటులో ఉన్న స్టాక్ నిల్వలలో ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలని సూచించారు బయట ఉన్న ధాన్యాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు అన్నదాతలు చెమట చుక్కలను చిందిస్తేనే అందరికీ బుక్కెడు మెతుకులు దొరుకుతాయని అన్నారు ఈ సందర్భంగా ఆయన స్వయంగా తడుచుకుంటూ చేసిన సహాయ సహకారాలను పలువురు రైతులు ప్రశంసించారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో అన్నదాతలకు మరిన్ని సేవలను స్వచ్ఛందంగా అందిస్తానని తెలిపారు.



## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్



మల్యాల, ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల వల్ల మల్యాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, రెండు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున ,మండల ప్రజలు అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని, కుంటలు, చెరువులు నిండుకుండలా ఉన్నాయని చెరువులు ముత్తడి దూకే అవకాశం ఉన్నందున అటువైపు చూడడానికి కూడా వెళ్ళవద్దని ఆయన సూచించారు, అంతే కాకుండా రోడ్లపై వెళ్లే వాహన దారులు గుంతలను గమనించి నడపాలని, ముఖ్యంగా రాత్రి వేళలో వాహనాలు నడిపేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మూలమలుపులు, గుంతల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు, గ్రామాల్లో శిథిలమైన ఇండ్లలో ఉండేవారు వెంటనే సురక్షి తమైన ఇండ్లలోకి వెళ్లాలని, విద్యుత్ తీగల పట్ల ఆజాగ్రత్తగా ఉండరాదని ఎస్సై నరేష్ కుమార్ కోరారు, అత్యవసర పోలీసుల సేవలకు 100 కు లేదా పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలన్నారు.

## రైతు ఉత్పత్తి దారుల సంస్థఆధ్వరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించారు సంస్థ చైర్మన్ రూపి రెడ్డి స్కైలాబ్ సత్యనారాయణ రెడ్డి దీనిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ ఉప్పు కరుణాకర్. కొల పురి హన్మంత్ వెల్ మా రైతు వెల్మ రఘుపతి రెడ్డి...పడిశెట్టి భద్రయ్య.. బీసావేణి రాజశేఖర్ గౌడ్.. మహిళా రైతులు. మునిగాలా వజ్రమ్మ...కంది అంజయ్య,అప్పిడి లక్ష్మారెడ్డి, బీసావేణి వెంకటస్వామి గౌడ్, కడారి గంగ రాజు,మండల లక్ష్మణ్, వెన్నం సత్యనారాయణ రెడ్డి, మెండే వెంకటి. బోడిగే శేఖర్.రాజయ్య, లక్షి ్మ

## నాలుగు గ్రామాల్లో వరి ధాన్యం కేంద్రాల ఏర్పాటు

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం పోతారం సింగిల్ విండో పరిధిలోని పోతారం, రాజారం, గొల్లపల్లి, రాంపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ లు ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని సూచించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలమ లక్ష్మారెడ్డి, మ్యాక లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కోరే రెడ్డి, రాజిరెడ్డి ,గంగాధర్, తిరుపతిరెడ్డి ,శ్రీకాంత్, శ్రీను, విజయ్ , న్యాయవాది ప్రదీప్ కుమార్, మిలిటరీ సీను శ్రీనివాస్ గౌడ్ తిరుపతి వలి మమ్మద్, బండి రవి గౌడ్, మనోజ్ గౌడ్ ,స్వామి రెడ్డి, కిషన్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, ఏ ఈ ఓ మంజుల, పోతారం సింగిల్ విండో సీఈవో కంఠం గంగాధర్ పాల్గొన్నారు.

## విరిగి పడినచెట్టును తొలగించిన పోలీసులు

**ప్రభాతవార్త ఏటూరునాగారం అక్టోబర్ 29:** ఏటూరునాగారం చిన్నబోయినపల్లి మధ్య లో జాతీయ రహదారి పై చెట్టు విరిగిపడడం తో సమాచారం అందుకున్న ఏటూరునాగారం ఎస్సై రాజ్ కుమార్, నరేష్ సిబ్బంది తో సంఘటన స్థలానికి వెళ్లి చెట్టును తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేయడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# చొప్పదండి వార్త

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త



మండలంలోని మంగళపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు ఈ మేరకు కర్షక సొసైటీ అధ్యక్షుడు వెల్మ ఏ వన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ వలన నిరుపేదలకు ఆర్థిక వ్యక్తులు బాటు కలుగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి, ఓ రూగల శేఖర్ తిరుపతి,, వెల్మ బాలకృష్ణారెడ్డి, మణిశంకర్ రెడ్డి, బడుగు లత,, పెద్దెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యత చాటాలి

- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి ప్రభాతవార్త



ఈనెల 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీంనగర్ లో నిర్వహించే యూనిటీ మార్చ్ ప్రోగ్రాం ని విజయవంతం చేయాల్సిందిగా చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశంలోని 560 సంస్థానాలను ఒక జెండా కిందికి తెచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతలో ఐక్యత స్ఫూర్తిని నింపే విధంగా పలు కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించాలని అదేవిధంగా అక్టోబర్ 31 వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అన్ని గ్రామాల్లో పురస్కరించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు భారతదేశ మొట్టమొదటి హోం శాఖ మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ , నిజాం నియంతృత్వ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించినటువంటి గొప్ప నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య తాజా మాజీ ఎంపీటీసీ తోట కోటేష్తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డిమాజీ ఉపసర్పంచ్ బైరబోని కిట్టు గౌడ్, విలాసాగరం అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, ఎడ్ల సురేష్, గుండె వెంకటేష్ , కాదాసి అఖిల్, గాండ్ల వేణు, ఎడవల్లి రాజారాం ,కాయిత సాయి, రాపల్లి శ్రీనివాస్, తాళ్ల పెల్లి రవి, సింగ సాని నరేష్, మొగిలి శంకర్ ,తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలు ఎన్నికల వరకే.. అభివృద్ధి చేయడమే బిజెపి సిద్ధాంతం

■వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు

■ కేంద్ర మంత్రి బండి సంజయ్ సిఎస్ఆర్ నిధులతో

వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి పరికరాల అందజేత

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో కోటి రూపాయల సిఎస్ఆర్ నిధుల నుంచి ఆసుపత్రికి అవసరమైన వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు,బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, ఆసుపత్రికి వచ్చిన పరికరాలను పరిశీలించి వాటి ఉపయోగాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజలకు అభివృద్ధి చేయడమే బీజేపీ పార్టీ సిద్ధాంతమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన వివిధ పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దీనికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ



కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షులు బూరుగు పల్లి పరమేష్, సీనియర్ నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, రేగుల సంతోష్ బాబుతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్

చందుర్తి, అక్టోబరు29 ప్రభాతవార్త

విద్యార్థులు ఏకాగ్రతతో చదివిఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారివై. శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకి కళాశాలకి మంచి పేరు తీసుకురావాలన్నారు, కళాశాలకి విద్యార్థులు క్రమం తప్పకుండా రావాలన్నారు. సమయపాలన పాటించాలని సూచించారు. కళాశాలకి కంప్యూటర్, ప్రింటర్, విద్యార్థులకు యూనిఫామ్స్, అందజేసిన దారం



రేణుక సతీష్ లను కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ్ర, విద్యార్థులు పూలమాల శాలువాతో సన్మానించారు.అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను సాగు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

చందుర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రధాన కాలువ కింద భూములు నష్టపోగా ప్రభుత్వం నుండి పరిహారం పొంది అట్టి భూమిని అక్రమంగా సాగు చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం మల్యాల గ్రామ శివారులో సర్వేనెంబర్ 43,53,54, 84,86ల నుండి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వెళ్ళు ప్రధాన కాలువ క్రింద భూములు నష్టపోయి, పరిహారం పొందిన మల్యాల గ్రామానికి చెందిన మోత్కుపల్లి తిరుపతి మోత్కుపల్లి గంగాధర్ దుర్గ కొమురయ్య బుర్కా ఎల్లయ్య, పోతరాజు రాజేందర్ తదితరులు భూమిని అక్రమంగా ఆక్రమించి సాగు చేస్తుండగా పలుమార్లు హెచ్చరించిన అదేవిదంగా భూమిని సాగు చేస్తూ ప్రభుత్వానికి నష్టం కలిగిస్తుండగా చందుర్తి తాసిల్దార్ భూపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# అభివృద్ధి అంటేనే కాంగ్రెస్

పైలెట్ గ్రామానికి బ్రిడ్జి మంజూరు

మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన కోరం మోహన్ రావు

గోవిందరావుపేట ప్రభాతవార్త

గ్రామ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని, పైలెట్ గ్రామానికి బ్రిడ్జి మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్కకు కొరం మోహన్ రావు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి సీతక్క అభివృద్ధి లక్ష్యంగా, పనిచేస్తున్నారని, ఆ తరుణంలో రాఘవపట్నం గ్రామంలో అన్ని రోడ్లు సీసీ మంజూరు చేశారన్నారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన ముఖ్య పథకాల్లో ఇందిరమ్మ ఇళ్లు మా గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంచుకొని ఇందిరమ్మ ఇళ్లు శరవేగంగా పనులు జరుగుతున్నాయని, లబ్దిదారులకు ప్రభుత్వం వెంటనే విడతల వారిగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది. గ్రామంలో బ్రిడ్జి పునరుద్ధరణ కోసం సుమారుగా 7 కోట్లు టెండర్ ద్వారా మంజూరు చేశారని, మా గ్రామాన్ని ప్రతి పనిలో మంత్రి వర్యులు అండ దండలతో మా గ్రామం దిన దినంగా అభివృద్ధి ముందంజలో ఉందని ఆయన అన్నారు.

# విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

తడిచేతులతో స్విచులు వైర్లు ముట్టుకోవదు

ప్రమాదాలు జరుగుతే లైన్ మెయిన్‌కు లేదా

టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఫోన్ చేయాలి

జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తుపాను కారణంగా విద్యుత్ వినియోగ దారులు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ సుదర్శనం మాట్లాడుతూ భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక కాబట్టి విద్యుత్ వినియోగదారులందరు అత్యంత అప్రమత్తతతో ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు . .విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు:వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, మీటర్లు, ప్లగ్‌లు లేదా వైర్లు తాకకండి.ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్‌మన్‌కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం ఇవ్వండి.తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి.పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలి . పొలాల్లో లేదా బోర్‌వెల్‌ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకండి.విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించండి వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకకండి

# వేములవాడ వార్త

## అగ్రహారం పాల డైరీ విక్రయశాలలో పాడైన పాల పదార్థాల అమ్మకం

■కరీంనగర్ డైరీ విక్రయశాల సిబ్బందిపై

వినియోగదారుల ఆగ్రహం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ఉన్న కరీంనగర్ డైరీ సంస్థలో పాడైపోయి బూజు పట్టిన దూద్ పేడ, మజ్జిగ ప్యాకెట్లు విక్రయిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీ విక్రయశాఖలో తాను కొనుగోలు చేసిన దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని వినియోగదారుడు సంటి రాజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టి, ఆహార భద్రతా చట్టాలను తుంగలో తొక్కుతున్న కరీంనగర్ డైరీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలని వినియోగదారులు డిమాండ్ చేశారు. బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు అమ్మడం అంటే, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే అంటూ బాధిత వినియోగదారులు జింక శ్రీధర్, సోయాబ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చందుర్తి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

చందుర్తి అక్టోబర్ 29 ప్రభాతవార్త



వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డు) జన్మదిన వేడుకలను చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపూరి బాలు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో రాజీవ్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవీన్ రాజకీయాల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పసుల ప్రణయ్ అజయ్, పెంట శ్రీకాంత్, కాపిల్ల రాజు, దివాకర్, అజయ్ సన్నీ, పల్లపు ఇసాక్, న్యాత మజన్, ఉదయ్, బాలు, అశోక్,చందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చల్ల రాజు కోరారు మెంత తుఫాను యొక్క ప్రభావం వల్ల రాష్ట్రస్థాయిలో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయని మన జిల్లాలో కూడా భారీ వర్షాలు పడుతున్నాయని దానివల్ల చెరువులు, కుంటలు, మత్తడిపడి పొంగిపొర్లుతున్నాయని ఎస్సై వివరించారు రహదారులు పాడై ప్రయాణాలు ఇబ్బందికరంగా ఉన్నాయని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లరాదని ఆయన కోరారు

# నరకయాతన అనుభవిస్తున్న విద్యార్థులు

**◆ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్**

**◆ పెద్దపల్లిలో ఎబివిపి రాస్తారోకో**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఏళ్ళ తరబడి ఫీజు రీంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయని కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభస్తున్నారని ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7,500 కోట్ల ఫీజు రీంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను విడుదల డిమాండ్ చేస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న పెండిరగ్ బకాయిలను చెల్లించకుండా నిరక్ష్యం వహిస్తోందన్నారు. ఫీజు రీంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం కుట్రను ప్రభుత్వం చేస్తోందని ధ్వజమెత్తారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్దేశ్యం అదే అయితే గనుక కాంగ్రెస్ భరతం పడతామని హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం ఫీజు రీంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్‌ను



విడుదల చేయని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారం సందీప్, ఓమేష్, రాసూరి ప్రవీణ్, అజయ్, జంగపల్లి అరవింద్, గణేష్, దినేష్, జశ్వంత్ దేవా, విగ్నేష్, విద్యార్థులున్నారు.

## మంథని వార్త

## హరిపురం యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, గ్రామ కమిటీ ఎన్నిక ఇన్‌చార్జి బియ్యాని శివ కుమార్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా కుస సంపత్, ఉపాధ్యక్షులుగా ఎగుర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా జంగపెల్లి విజయ్, కార్యదర్శిగా మునిగంటి సాయికుమార్, కోశాధికారిగా అడ్డూరి శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా చేనవేన ప్రశాంత్, ప్రచార కమిటీ కన్వీనర్‌గా మునిగంటి రాజేందర్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎండీ.మొహమ్మద్ హిజాజ్, మునిగంటి శ్రీకాంత్, చేనవేన సంతోష్, కూస సురేష్, ఎజ్జ సురేష్, చేనవేన అజయ్, బోడ సంతోష్ రెడ్డి, శెట్టి అశోక్, కూస మనోజ్, రామంచ కిరణ్, రామంచ చరణ్, చేనవేన రూపేష్, చేనవేన రాజు, చేనవేన కార్తీక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో హరిపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చినవేన శ్రీనివాస్, సీనియర్ నాయకులు, బోడ ప్రకాష్ రెడ్డి, యార రాజయ్య, ఎగుర్ల కుమార్, రాజేందర్ తదితరులున్నారు.

## ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఇంటర్న్‌షిప్ చేసిన 10 మంది గాయత్రి విద్యార్థులు

**◆ విద్యార్థులకు సర్టిఫికేట్స్ అందజేత**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ 45 రోజుల ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు బుధవారం సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్, మేనేజర్ మోహన్ హాజరయ్యారు. గాయత్రి కళాశాల నుంచి 10 మంది విద్యార్థినీ, విద్యార్థులు బ్యాంకు సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఫైనాన్షియల్ ఇంక్లూషన్, కస్టమర్ సర్వీస్ తదితర అంశాలపై ప్రాయోగిక అనుభవాన్ని పొందారని తెలిపారు. అనంతరం వారికి సర్టిఫికేట్స్‌ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదు

**◆ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని రూరల్ ప్రభాతవార్త :



శీలం రాజ్ కుమార్ మృతితో నాకు ఎలాంటి సంబంధం లేదని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సర మంథని లోని శ్రీపాదకాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో శ్రీపాదకాలనీకి చెందిన హమాలిలకు రాజ్ కుమార్ కు మధ్య పాత కక్షలతో గొడవ పెట్టుకొని ఒకరి పై ఒకరు దాడులు చేసుకొని ఒకరి పై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్నారని, దీనితో కొంత మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అయితే రాజ్ కుమార్ ఆత్మ హత్య ప్రయత్నం చేయడంతో గత సంవత్సర పాటు చికిత్స పొంది గత నెలలో మృతి చెందటం జరిగిందని పేర్కొన్నారు. హమాలిలకు రాజ్ కుమార్ కు మధ్య జరిగిన గొడవ విషయం లో నేను ఎక్కడ కూడా జోక్యం చేసుకోలేదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తర్వాత నాకు గిట్టని కొంత మంది ప్రోద్బలంతో నాపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు. రాజ్ కుమార్ మృతి తో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నాకు ఎటువంటి సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. చట్టంపై, పోలీసులపై నాకు గౌరవం ఉందని, రాజ్ కుమార్ మృతి సంఘటనపై పూర్తి విచారణ జరుపాలని కోరుతున్నాను.

## కొత్తపల్లిలో రైతు నేస్తం

**◆మంత్రి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ అల్తాఫ్ జానయ్య వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి భక్తి శ్రీనివాస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సస్త్రందర్భంగా మంత్రి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పామ్ ఆయిల్ పంట విస్తీర్ణం పెంచాలని, ఉద్యానవన పంటలు సాగు విస్తీర్ణం పెంచుకోవాలని, ప్రతి ఆరు నెలలకు ప్రతి పంట రైతు కపాస్ యాప్ వినియోగించుకోవాలని ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, వరి, మొక్కజొన్న ప్రతి అపరాల కొనుగోలు కేంద్రాలపై, పశువులలో గాలికుంటు వ్యాధి గురించి, నివారణ ఉపాయల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ ఎడిఎ శ్రీనాథ్, మండల వ్యవసాయాధికారి అలివేణి, అన్ని క్లస్టర్ల కల్పన, వినయ్, ప్రశాంత్, పూర్ణచందర్, సువర్చల, రచన, రైతులున్నారు.

## అతి భారీ వర్షాల నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి అలివేణి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని సూచించారు. వరద నీటిని ఎప్పటికప్పుడు పొలాల్లో నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పడిపోయిన వరిని పొలాల్లో నిలువుగా కట్టలు కట్టి పెడితే వర్షా ప్రభావం నుంచి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.

## గోదావరి తీరంలో మహిళల కాగడ హారతి

మంథని ప్రభాతవార్త:

కార్తీక మాసం పురస్కరించుకొని బుధవారం మంథని గోదావరి తీరంలో మహిళలు సూర్యోదయం కాకముందు కాగడ హారతి గోదావరి నదికి ఇచ్చారు. రేపాల ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణం లోని మహిళలు పాల్గొన్నారు.



## పోచమ్మ వాడలో డ్రైనేజీలో చెత్త తీయక ప్రజలకు ఇబ్బందులు

**రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పిల్లి సత్యనారాయణ**

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని పోచమ్మవాడలో కాలువల లోని చెత్తాచెదారం తీయడం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపాలిటీ అధికారులు పోచమ్మ వాడలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకున్నప్పటికీ తాను 20 మీటర్ల మేర డ్రైనేజీని నిర్మించానని ఆయన పేర్కొన్నారు. అధికారులు డ్రైనేజీ నిర్మాణం చేపట్టకపోయినా సరే కానీ డ్రైనేజీలోని చెత్త చెదారం తీయకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు ఉపయోగ పడే డ్రైనేజీ తన స్వంత ఖర్చులతో కట్టించినప్పటికీ మున్సిపాలిటీ ఇబ్బంది డ్రైనేజీ లోని చెత్తాచెదారం ఎందుకు తీయడం లేదో వార్డు ప్రజలకు తెలపాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచిపోయి చెత్తాచెదారం కుళ్లిపోయి ఇప్పటికే ప్రజలకు విషజ్వరాలు ప్రబలుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ డ్రైనేజీలోని చెత్తచెదారం తీయకపోవడంతో తానే డ్రైనేజీలోని చెత్తాచెదారం తీసేశానన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయిన ఈ సమస్యను తీర్చడం లేదని దీంతో ప్రజలు అనారోగ్యానికి గురై రోగాల బారిన పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే వర్షాలు పడుతుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతూ గోదావరిఖని, కరీంనగర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు స్పందించి పోచమ్మ వాడలోని డ్రైనేజీలలో పూర్తిస్థాయిలో చెత్తాచెదారం తీసివేయాలని ఆయన కోరారు.

# కలెక్టరేట్‌ను ముట్టడించిన బీఆర్ఎస్‌వి

## పెండింగ్‌లో ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్

పెద్దపల్లి , ప్రభాతవార్త:

పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి కలెక్టరేట్‌ను బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో బుధవారం ముట్టడిరచారు. అనంతరం బిఆర్ఎస్‌వి నాయకులు కలెక్టర్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల ఓట్లతో గద్దెనెక్కి పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమా డుతుందన్నారు. విద్యా శాఖను ఎవ్వరికీ ఇవ్వకుండా తన వద్ద ఉంచుకొని ఇంజనీరింగ్, డిగ్రీ, డిప్లమా విద్యార్థులకు రావాల్సి న బకాయిలను సకాలంలో



అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి వెంటనే సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు, విద్యార్థులున్నారు.

## పశువుల సంరక్షణకు ఉచిత టీకాలు

### జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ప్రకాశ్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



పశువుల ఆరోగ్యం రైతు ఆదాయానికి బలమైన ఆధారం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ ప్రకాశ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాడి రైతులతో డాక్టర్ ప్రకాశ్ మాట్లాడుతూ గాలికుంటు టీకాలు పశువులను వ్యాధుల నుంచి కాపాడడమే కాకుండా వాటి పాల ఉత్పత్తిని కూడా పెంచుతాయని తెలిపారు. ఎలాంటి అపోహలు నమ్మకుండా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో జరుగుతున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ సైండ్ల రాకేశ్, డాక్టర్ గోపతి కమలాకర్, సహాయక సిబ్బంది రాజేశం, రవీందర్ బాబు, రాజు, ఉదయ్, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





నిత్య వ్యాయామంతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 25వ వార్డు తులసీనగర్ లో బుధవారం హనుమాన్ వ్యాయామశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి వ్యాయామశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు ఆరుముల్ల పవన్ చందా పృథ్వీ జంబర్తి రాజ్ కుమార్ నాచుపల్లి రెడ్డి రమణ ఒంటిపులి రాము వికాస్ దాము వెంకట రమణ వినయ్ రాజేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.


## వృద్ధుడి పై దాడి చేసి, కులం పేరుతో దూషించిన వ్యక్తికి శిక్ష

మేడిపల్లి, ప్రభాతవార్త :

కులం పేరుతో దూషించడంతో పాటు దాడి చేసిన కేసులో నిందితుడు చందు అనే వ్యక్తికి సంవత్సరం కఠిన కారాగార శిక్ష రూ.5వందలు జరిమానా విధిస్తూ కరీంనగర్ మూడవ అడిషనల్ సెషన్ కోర్టు జడ్జి నీరజ తీర్పునిచ్చారు. మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన గోద వెంకటి అనే వ్యక్తి గేదెలను మేపుతూ జీవనం సాగిస్తున్నాడు. జనవరి 21, తేదీ 21, 2020 న ఉదయం సమయంలో, గేదెలను మేపడానికి బయలు దేరిన వ్పుడు బస్టాండ్ సమీపానికి రాగానే అదే గ్రామానికి చెందిన ఆదె చందు అనే వ్యక్తి బైక్ ను వేగంగా నడుపుతూ గేదె కు తగిలించాడు. దీంతో వెంకటి వేగంగా ఎందుకు నడుపుతున్నావు అని అడగగా, చందు కోపంతో బూతులు తిట్టి, వెంకటి తలను గోడకు గుద్ది, చేతులతో కొట్టడం వల్ల వెంకటి తలకు రక్త గాయం అయ్యింది. తీవ్ర గాయాలపాలైన వెంకటి ని కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తరలించాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సంబంధిత నిందితుడి పై కేసు నమోదు చేయగా అప్పటి మెట్ పల్లి డిఎస్పి గౌస్ బాబా దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా నిందితుడి పై కోర్టు లో నేరం రుజువు కావడంతో ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ. 5వందల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడటం లో కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ గౌస్ బాబా, పిపి యూనీస్, సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ ఉదయ్, మహిళా కానిస్టేబుల్ మమతలను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## గ్రోమోర్ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యం లో గ్రోమోర్ సెంటర్ లో బుధవారం రైతులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రోమోర్ ఏ ఎం ఆర్ వో మణికంఠ మాట్లాడుతూ రైతుల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించటానికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అనారోగ్యం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్లు వివరించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారుఈ కార్యక్రమంలో గ్రోమోర్ పెద్దపల్లి ఏఎమ్మార్వోమణికంట, ఏ ఎం ఎం అఖిల,జె.సందీప్,మేనేజర్ జి.రాజశేఖర్,సిబ్బంది జె.చందు,ఏం.సురేష్ పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా రాష్ట్ర సర్కార్

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,

అన్నదాతలకు అండగా రాష్ట్ర సర్కార్ నిలుస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తెలిపారు ఈ మేరకు బుధవారంనుండి కరీంనగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలపై ఆయన స్పందించి జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి తో చరవాణిలో సంభాషించారు కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి రామడుగు గంగాధర మూడు మండలాలలో వర్ష తీవ్రత ఎక్కువగా ఉందని రైతులకు న్యాయం చేయాలని కోరారు తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తక్షణమే స్పందించి అధికారులకు సూచనలు చేశామని అన్నదాతలకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు చేపడుతామని తెలిపారు.






## నేరెళ్లలో ఉచిత వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో బుధవారం భాజపా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి వైద్య శిబిరంలో కరీంనగర్ కు చెందిన సన్ రైజ్ ఆసుపత్రి వైద్యులు రోగులకు ఉచితంగా బీపీ,షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరం నిర్వాహకులు నల్లవెల్లి సుజన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యపరంగా లబ్ది చేకూరుతుందని భావించి,వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. నేరెళ్ల గ్రామం తో పాటు గోవిందుపల్లె గ్రామ ప్రజలు ఇట్టి వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామల మధుకర్,కోల రామన్న, జుంజురు సాంబయ్య, వేముల రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎక్స్‌రోడ్డు వద్ద ధర్నా

బుగ్గారం ప్రభాతవార్త



అక్టోబర్ మండలంలోని మద్దునూర్ గ్రామ రైతులు రబీ సీజన్‌లో సన్నం వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు ..500 బోనస్ ఇంకా చెల్లించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తమ బాకీ బోనస్ మొత్తాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుగ్గారం మండల ఎక్స్ రోడ్డు వద్ద రోడ్డుపైన నిరసన ధర్నా చేపట్టారు.రైతుల ఆందోళనకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు మంచె రాజేష్, మండల అధ్యక్షుడు మేడవేణి శ్రీధర్ హాజరై, రైతులకు సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బోనస్ మొత్తాలు తక్షణమే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.రైతులు పేర్కొన్నట్లు, పంటను సమర్పించి నెలలు గడిచినా బోనస్ డబ్బులు అందకపోవడం తమ కుటుంబాలు ఇబ్బందులు పడేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలను పురస్కరించుకొని, బుధవారం కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోగల అస్త్ర కన్వెన్షన్ హాలులో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ సీపీ గౌష్ ఆలం స్వయంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం పోలీసు కమీషనర్ మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21 ఇండో చైనా సరిహద్దుల్లో (లధక్ ) లో జరిగిన సంఘటనలో 10 మంది జవానులు మృతి చెందినందున ప్రతీ సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన పోలీసు అమరవీరుల దినోత్స వం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. అక్టోబర్ 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణార్థం వారోత్స వాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రజలను బాగస్వాములను చేస్తూ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించే విధానాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు పోలీసు అమరవీరులను స్మరిస్తామన్నారు. ఇందులో భాగంగా మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం వలన అత్యవసర పరిస్థితుల్లో రోగి



ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. సామజిక బాధ్యతతో అందరూ రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా 160 యూనిట్లను సేకరించి ఆ రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్ కు అందజేశారు. పోలీస్ అమరవీరుల వారోత్స వాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ వారోత్స వాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో కార్యక్రమాలలో ఉత్సా హంగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి , ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిరిసిల్లలో భారీ వర్షం...



**- లోతట్టు ప్రాంతాలు జలమయం**

**- వరి కోతల సమయంతో ఆందోళన చెందుతున్న రైతులు**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బుదవారం మొంథా తుపాన్తో జిల్లా వ్యాప్తంగా వానలు దంచి కొడుతున్నాయి. తుపాన్ ప్రభావంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో చేతి కొచ్చిన పంటలు నేలపాలు కానుండడం, కొనుగోలు కేంద్రాలలో దాన్యపు కుప్పలు ఉండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతి కొచ్చే సమయంలో వరి పొలాలు నీట మునిగిపోయే పరిస్థితి నెలకొంది. వారం, పది రోజుల్లో వరి కోతలు చేపట్టే సమయంలో భారీ వర్షం కారణంగా నెలకొరిగే దుస్థితి ఉందని పెర్కొంటున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యపు రాసులపై రైతులు కవర్లు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు కూడ తుపాన్ ప్రభావంతో కొనుగోలు కేంద్రాలలో రైతులకు నష్టం జరుగకుండ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కష్టపడి చేతికొచ్చేటపుడు నీట మునిగి పోతుందని దిక్కు తోచని పరిస్థితిలో రైతులు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోజంత ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షంతో జిల్లా కేంద్రమైన సిరిసిల్లలో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. పట్టణంలోని అనంత్నగర్, కరీంనగర్ ప్రధాన రహదారి, శాంతినగర్, బివై నగర్, సుందరయ్యనగర్, పద్మనగర్, అశోక్నగర్, వెంకంపేట తదితర ప్రాంతాల్లో వరద నీరు రోడ్లపై ప్రవహించడంతో రాకపోకలు బంద్ అయ్యాయి. మరో రెండు రోజుల పాటు తుపాన్ ప్రబావం ఉంటుందని వాతవరణ శాఖ అధికారులు తెలుపడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో కురిసిన వర్షపాతం వివరాలు.. జిల్లాలోని ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్లో 113.3 ఎంఎం వర్షపాతం, తంగళపల్లి మండలం నెరేళ్లలో 88.3, ఇల్లంతకుంట మండల కేంద్రంలో 60.5, కందికట్కూర్లో 53.5, వేములవాడ మండలం నాంపెల్లిలో 54.5, సిరిసిల్ల కలెక్టరేట్లో 40.3, కోనరావుపేట మండలంలో నిజామాబాద్32.3, మర్తనపేట 27.3, వేములవాడ రూరల్ మండలం మల్లారం31.5, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు 30.5, రుద్రంగి మండల కేంద్రంలో 22.5, బోయినపల్లిలో 22, వట్టేంలలో 21.3, చందుర్తి మండలం మర్రిగడ్డలో 16.5, మానాలలో 11.8, ఎల్లారెడ్డిపేటలో 10, వీర్నపల్లిలో 9, ముస్తాబాద్ మండలం నామాపూర్లో 6, గంభీరావుపేట మండల కేంద్రంలో 5.5 ఎంఎంగా వర్షపాతం నమోదయింది.

# ధాన్యం కొనుగోళ్ల సమస్యల పరిష్కారానికై కాల్ సెంటర్

**ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోళ్ల లో ఎదురయ్యే సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సంప్రదించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, డిఆర్డివో రఘువరన్, డీఎస్వో జితేందర్ రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు,కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఎడతెరిపి లేని వర్షం తడిసిన ధాన్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములో ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి సెంటర్ లలో ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది.దాదాపు అన్ని గ్రామాల్లో రైతులు ఆరబోయడానికి తరలించిన ధాన్యం సరైన వసతులు లేక పూర్తిగా నీటి పాలైంది. ప్రభుత్వం కనీసం టార్పాలిన్ లు అందించే పరిస్థితి లేక రైతు ఏమి చేయాలో పాలుపోవడం లేదు.వరి ధాన్యం చుట్టూ నీరు చేరడముతో వాటిని తొలగించే ప్రయత్నంలో రైతు నానా తంటాలు పడుతున్నాడు.గత వారం రోజుల నుండి ఆకాశం మేఘావృతంగా ఉండటంతో దాన్యం ఆరబోసే పరిస్థితి కూడా లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండు రోజుల నుండి మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రముపై ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించడముతో రైతులు ఏమి చేయాలో తోచక ఆరుగాలం శ్రమ నీటి పాలౌతుందని కన్నీటి పర్యంతం అవుతున్నాడు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలనీ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



# ఆగని మట్టి అక్రమ రవాణా

## అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతున్న మట్టి మాఫియా

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల చుట్టుపక్కల రూరల్ గ్రామాలలో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా, మమ్మల్ని ఎవరు ఆపగలరని రీతిలో ప్రభుత్వ ఆదాయానికి పర్యావరణానికి నష్టం కలిగిస్తూ అక్రమంగా ఎలాంటి పర్మిషన్లు లేకుండా మట్టిని రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు సెలవు దినాల్లో జోరుగా పగలు రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతూ ట్రాక్టర్ల శబ్దాలతో గ్రామాల్లోని ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారు అక్రమ మట్టి రవాణా అరికట్టాల్సి న రెవిన్యూ, పోలీస్, మైనింగ్, ఈరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కోట్ల రూపాయలు విలువ చేసే మట్టిని ప్రభుత్వానికి రూపాయి చెల్లించ కుండానే ఎలాంటి అనుమతులు లేకుండా కొల్లగొడుతూ ప్రభుత్వానికి పర్యావరణానికి తీరని నష్టం చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది కొన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ ముందు నుండే మట్టి ట్రాక్టర్లు నడుస్తుంటే పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మట్టిని తవ్వాలి అంటే సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ ఇవేమి వారికి పట్టదు అనే విధంగా అడ్డు అదుపు లేకుండా యాదేచ్ఛగా అక్రమార్కులు కోట్లు విలువచేసే మట్టిని ఖాళీ చేస్తున్నారు దీంతో అక్రమ రవాణా చేసేది ఎవరు ? అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది? ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న పట్టించుకునే నాధుడే లేడా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి ఇకనైనా ఈ అక్రమా మట్టి రవాణా అరికట్టి పర్యావరణం దెబ్బతినకుండా ప్రభుత్వ ఖజానాను గండి పడకుండా సంబంధిత అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

- **జిల్లా కలెక్టర్కోయ శ్రీ హర్ష**
- **పంచాయతీ శాఖ పని తీరుపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ఉపముఖ్యమంత్రిని కలిసిన ఎంపీ అరవింద్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ను వారి కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాదపూర్వకంగా కలిశాను. ఈ సందర్భంగా గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాధవ్ నగర్, అర్స పల్లి, అడవి మామిడిపల్లి ఆర్వోబీలకు సంబంధించి సుమారు రూ. 13.5 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. మంత్రి భట్టి సానుకూలంగా స్పందించి, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. నిధుల మంజూరు కి కృషి చేస్తానని తెలిపిన మంత్రి భట్టి విక్రమార్కకు ఎంపీ అరవింద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.